మన సమగ్ర ప్రజావాణి తెలుగు డైలీ

RNI NO:TGTEL/25/A5443

MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

| రాజన్న సిరిసిల్ల | ఆదివారం | 19.04.2026 | సంపుటి : 01 | సంచిక : 103 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | SUNDAY | 19.04.2026 | Volume : 01 | Issue : 103 | Pages : 12 | Cost : 2/- |







## రాజకీయ పునరేకీకరణ ప్రారంభమయ్యింది

**తెలంగాణ ఆత్మగౌరవం దెబ్బతీసిన తేజస్వీసూర్య**

**పెదవి విప్పని తెలంగాణ బిజెపి, కాంగ్రెస్ ఎంపిలు**

**ఈ వ్యవహారాన్ని ఇంతటితో వదిలే ప్రసక్తి లేదు**

**రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే అన్న హరీష్ రావు**

**జగిత్యాలలో కెసిఆర్ ఆశీర్వాద సభ పరిశీలన**



**జగిత్యాల, ఏప్రిల్ 18 :** బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య లోక్‌సభలో చేసిన వ్యాఖ్యలు తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. ఈ నెల 20న జగిత్యాలలో నిర్వహించనున్న కేసీఆర్' ప్రజా ఆశీర్వాద సభ' ఏర్పాట్లను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీష్‌రావు మాట్లాడారు. బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలకు తెలంగాణ ఎంపీ , కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సపోర్టుగా నిలిచారని ఆరోపించారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరిచేలా మాట్లాడితే తెలంగాణలో 8 మంది బీజేపీ, 8 మంది కాంగ్రెస్ ఎంపీలు ఉన్నా ఏం లాభమని అన్నారు. బీజేపీ ఎంపీ బేషరతుగా తెలంగాణ మిగతా2లో...

## దక్షిణాది రాష్ట్రాలను ఒప్పించే బాధ్యత
# నేను తీసుకుంటా...

**2023 నాటి మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెడితే ఇండియా కూటమి మద్దతిస్తుందని హామీ**

**మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ వ్యతిరేకమన్నది అబద్ధమన్న రేవంత్ రెడ్డి**

**డీలిమిటేషన్ పేరుతో బీజేపీ శాశ్వతంగా అధికారంలో ఉండాలని కుట్ర చేసిందని ఆగ్రహం**



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 18 :** మహిళా బిల్లు పేరుతో డీలిమిటేషన్ బిల్లు తీసుకువచ్చారని కేంద్ర ప్రభుత్వంపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విమర్శలు గుప్పించారు. మహిళా బిల్లు వీగిపోవడంతో ప్రతిపక్షాలపై అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ చాలా చేసిందని పేర్కొన్నారు మిగతా 2లో...

## 20నుంచి 26 వరకు
# వెల్ఫేర్ వీక్

**కలెక్టర్లతో సిఎస్ వీడియో కాన్ఫరెన్స్**



**హైదరాబాద్, ఏప్రిల్ 18 :** 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 20 నుండి ఏప్రిల్ 26 వరకు రాష్ట్రవ్యాప్తంగా 'వెల్ఫేర్ వీక్' నిర్వహించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమం అమలు తీరుపై ఆయన శనివారం సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ ఈసందర్భంగా స్పెషల్ చీఫ్ సెక్రెటరీ సబ్యసాచి ఘోష్ రోజువారీ షెడ్యూల్‌ను వివరించారు జిల్లా కలెక్టర్లు ప్రతి కార్యక్రమం అమలును మిగతా2లో...



## రెండోవిడత రైతుభరోసా
# విడుదలకు సిద్ధం

**20న కాటారాం సభలో విడుదల చేయనున్న రేవంత్**



## పవన్ కల్యాణ్‌కు శస్త్రచికిత్స

**అధికారులతో సమావేశంలో అస్వస్థతకు గురైన పవన్**

**వారం నుంచి పది రోజులు విశ్రాంతి తీసుకోవాలని వైద్యుల సూచన**

**పూర్తిగా కోలుకోవడానికి సమయం పడుతుందని వెల్లడి**

**పవన్ రాజకీయ కార్యదర్శి హరిప్రసాద్ ప్రకటన**

**అమరావతి ఏప్రిల్ 18 :** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు శనివారం సాయంత్రం శస్త్రచికిత్స జరిగింది. గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన, శుక్రవారం ఉదయం అధికారులతో సమావేశంలో మిగతా 2లో...

# హర్మూజ్‌పై మళ్లీ పీటముడి

## మూసేస్తున్నట్లు ఇరాన్ ప్రకటన

**టెహ్రాన్, ఏప్రిల్ 18 :** పశ్చిమాసియాలో పరిస్థితులు మళ్లీ ఉద్రిక్తంగా మారుతున్నాయి. హోర్ముజ్ జలసంధి తెరుచుకుందనే ఆనందం 24 గంటలు కూడా నిలవలేదు. మళ్లీ హోర్ముజ్ జలసంధిని మూసేస్తున్నట్టు ఇరాన్ ప్రకటించింది. అమెరికా తమ నౌకలపై విధించిన సముద్ర నిర్బంధం కొనసాగుతుండడమే ఇందుకు కారణమని టెహ్రాన్ పేర్కొంది. హోర్ముజ్‌పై కట్టుదిట్టమైన నియంత్రణ విధించినట్లు మిగతా 2లో...



# జర్నలిస్టులు ఉగ్రవాదులా?

**టీడీపీ ప్రభుత్వం జర్నలిస్టులపై కక్ష సాధిస్తోందని జగన్ ఆరోపణ**

**జర్నలిస్టులు పూడి శ్రీహరి, కేవీఆర్‌పై కేసులను ప్రస్తావించిన జగన్**

**అమరావతి ఏప్రిల్ 18 :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుపైనా, కూటమి ప్రభుత్వంపైనా వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో ప్రశ్నించే గొంతుకలను అణచివేస్తున్నారని, ప్రత్యేకంగా జర్నలిస్టులను లక్ష్యంగా చేసుకుని అక్రమ కేసులు బనాయిస్తూ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వ అవినీతి, అక్రమాలను ప్రశ్నిస్తే దేశద్రోహమా అని నిలదీశారు. 2లో...



# పాత బిల్లునే అమలు చేయండి

**● మహిళా రిజర్వేషన్‌పై ప్రతిపక్షాల డిమాండ్ ● ప్రధాని మోడీకి లేఖ రాయాలని నిర్ణయం**



**న్యూఢిల్లీ ఏప్రిల్ 18 :** లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ బిల్లు వీగిపోయిన ప్రతిపక్షాలు ప్రధాని మోడీకి లేఖ రాయాలని నిర్ణయించాయి. గతంలో పార్లమెంట్‌లో ఆమోదం పొందిన పాత బిల్లును అమలు చేయాలనే డిమాండ్‌కు సిద్ధమయ్యాయి. పార్లమెంటులో సీట్ల పెంపుతో సంబంధం లేకుండా తక్షణమే పాత మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేయాలని కోరుతున్నాయి. ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ సహా ఇతర విపక్షాలు కలిసి ఇప్పటికే ఇండీ కూటమిగా ఏర్పడిన విషయం విదితమే. ప్రతిపక్ష నేతలంతా కలిసి మహిళా రిజర్వేషన్ బిల్లు వ్యవహారంలో కేంద్ర వైఖరిని తప్పుబడుతున్నారు. కేంద్ర తప్పిదాలను ప్రజలకు తెలియజేసే ఉద్దేశంతో అన్ని పార్టీలూ కలిసి ఒక ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించే అవకాశం ఉంది. దేశవ్యాప్తంగా పలు చోట్ల ప్రెస్ మీట్ నిర్వహించి కేంద్ర వైఖరిని ఎండగట్టడంతోపాటు బిల్లును అమలులోకి తేవాలని డిమాండ్ చేయబోతున్నాయి. అలాగే, రిజర్వేషన్ బిల్లు పేరుతో బీజేపీ భారతీయ రాజకీయ చిత్రాన్ని మార్చేందుకు ప్రయత్నిస్తుందని విమర్శిస్తున్నాయి. సీట్ల పెంపుతో సంబంధం లేకుండా ప్రస్తుతం ఉన్న సీట్లలోనే 33 శాతం మహిళా కోటా అమలు చేయాలని కోరుతున్నాయి. సీట్ల పెంపు ద్వారా రాజకీయ సమతుల్యత దెబ్బతింటుందని, రిజర్వేషన్ పాలసీ ఉద్దేశమే మారిపోతుందని ప్రతిపక్షాలు అభిప్రాయపడుతు న్నాయి. సభలో కొత్త రిజర్వేషన్ బిల్లు ఓడిపోవడంతో మిగతా 2లో...



2లో

## రారెత్తిస్తున్న ఎండలు..
## కెరమెరిలో 44.6 డిగ్రీల ఉష్ణోగ్రత

## విపక్షాలు జీవితాంతం
# చింతిస్తాయి

**విపక్షాలు భారీ మూల్యం చెల్లించుకోవడం ఖాయం మోదీ**

**మహిళలకు విపక్షాలు వ్యతిరేకం**

**బిల్లును అడ్డుకుని పెద్ద తప్పు చేశాయి**

**ఊరూరా ఈ విషయం ప్రచారం చేయండి**

**కేబినేట్ భేటీలో ప్రధాని మోడీ సూచన**

**కేంద్ర ఉద్యోగులకు 2శాతం డిఎ పెంపు**

**13వేల కోట్లతో సావరిన్ మారిటైమ్ ఫండ్ ఏర్పాటు**

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 18 :** మహిళా రిజర్వేషన్ల కోసం తెచ్చిన రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడంపై ప్రధాని మోదీ తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు. ఈ విషయంలో విపక్షాలు జీవితాంతం చింతిస్తాయన్నారు. ప్రధాని అధ్యక్షతన దిల్లీలోని పార్లమెంట్ హౌస్‌లో శనివారం క్యాబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మోదీ ఈ వ్యాఖ్యలు చేసినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్ల బిల్లుకు మద్దతు ఇవ్వకుండా ప్రతిపక్ష పార్టీలు పెద్ద తప్పు చేశాయని ప్రధాని మోదీ అన్నారు. ఇందుకు వారు భారీ మూల్యం మిగతా 2లో...



ఆదివారం, ఏప్రిల్ 19, 2026
ప్రజావాణి
తెలుగు డైలీ



# మహిళా బిల్లును అడ్డుకోవడం దుర్మార్గం

- మహిళలను మోసం చేయడంలో కాంగ్రెస్ ఫస్ట్
- ఇప్పటికే 30 ఏళ్లుగా మోసం చేస్తోంది
- నిడదవోలులో ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో నిరసన
- ర్యాలీలో పాల్గొన్న చంద్రబాబు కాంగ్రెస్‌పై ధ్వజం



**నిడదవోలు,ఏప్రిల్ 18 :** మహిళలను మోసం చేయడం కాంగ్రెస్ పార్టీకి అలవాటైపోయిందని సీఎం చంద్రబాబు విమర్శించారు. ఇప్పటికే 30 ఏళ్లు కాంగ్రెస్ మోసం చేసిందని, మహిళా రిజర్వేషన్లు ఎప్పుడు అమలవుతాయో ఆ దేవుడికే తెలియాలని వ్యాఖ్యానించారు. 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోవడంతో మహిళా రిజర్వేషన్ల అమలు 2034కి వెళ్తుందని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ఇండియా కూటమి వ్యతిరేకించినందుకు నిరసనగా శనివారం నిడదవోలులో ఎన్డీఏ కూటమి పక్షాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో సీఎం చంద్రబాబు, బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, మంత్రులు నిమ్మల రామ్మోహన్ నాయుడు, కందుల దుర్గేశ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రసంగించారు. మహిళలు సరిగా చేయలేరని కొందరు విమర్శిస్తున్నారని, ఆడబిడ్డలే మగవారికంటే ఎక్కువగా సంపాదిస్తున్నారంటే అది మహిళల శక్తి కాదా అని అన్నారు. తల్లికి వందనం, స్త్రీ శక్తి కార్యక్రమాల ద్వారా మహిళలకు చేయూతనిస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్, మిత్రపక్షాలు సహకరిస్తే మహిళా బిల్లు ఆమోదం పొందేది. మహిళా బిల్లును ఎందుకు ఆమోదించలేదో చెప్పాలని విపక్షాలను నిలదీస్తున్నా. 1996లో దేవెగౌడ హయాంలో బిల్లుకు కాంగ్రెస్ మద్దతిచ్చినా వాళ్లు ఒప్పుకోలేదు. ఆ తర్వాత నాలుగుసార్లు బిల్లు వచ్చినా ఆమోదం పొందకుండా కాంగ్రెస్ అడ్డుకుంది. యూపీఏ హయాంలో రాజ్యసభలో బిల్లు ఆమోదించారు. రాజ్యసభలో భాజపా సమర్థించింది.. మరి అప్పుడు లోక్‌సభలో ఎందుకు తీసుకురాలేదు. అప్పుడే లోక్‌సభలో తీసుకువచ్చి ఉంటే ఆ క్రెడిట్ కాంగ్రెస్‌కే దక్కేది కదా అని అన్నారు. 2023లో మహిళా బిల్లు వచ్చినా.. 2026లో జనగణన జరగాల్సి ఉంది. జనగణన, డీలిమిటేషన్ తర్వాత మహిళా బిల్లుపై ముందుకెళ్లాలి. దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని ఆరోపిస్తున్నారు. వాజ్‌పేయీ హయాంలో 1971 జనాభా లెక్కల ప్రకారం ముందుకెళ్లారు. ప్రజలను తప్పుదోవ పట్టించి మహిళలకు రిజర్వేషన్లు దక్కకుండా చేశారు. ఇది దేశద్రోహం.. మహిళలకు చేసిన దగా, మోసమని హెచ్చరిస్తున్నా అని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా సాధికారతలో ఏపీ ముందంజలో ఉందని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు పెట్టాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తే కాంగ్రెస్ అడ్డుపడిందని పేర్కొన్నారు. ఈ పోరాటానికి దేశవ్యాప్త నిరసన నిడదవోలు నుంచి మొదలైందని తెలిపారు. నిడదవోలు పర్యటన చరిత్రలో నిలిచిపోతుందని చెప్పుకొచ్చారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రధానమంత్రి నరేంద్రమోదీ 2023లో తీసుకువచ్చారని సీఎం చంద్రబాబు ప్రస్తావించారు. ఈ బిల్లు అమల్లోకి రావాలంటే, 2026లో జనగణన జరగాల్సి ఉందని తెలిపారు. అలాంటి బిల్లుకు ఇండియా కూటమి నేతలు ఎందుకు మద్దతు ఇవ్వలేదని నిలదీశారు. దక్షిణాది రాష్ట్రాలకు నియోజకవర్గాల పునర్విభజన బిల్లుతో నష్టం జరుగుతోందని ఇండియా కూటమి నేతలు అంటున్నారని.. ఈ విషయంలో ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమాధానం చెప్పారని తెలిపారు.

# దక్షిణాది రాష్ట్రాలను ఒప్పించే బాధ్యత నేను తీసుకుంటా..

**మొదటిపేజీ తరువాయి .**

మహిళా బిల్లు వీగిపోవడం.. భాజపా విధానాల ఓటమిగా భావించాలి. ఈ బిల్లుపై ప్రధాని మోదీకి నిజాయతీ లేదు. నిజాయతీగా మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకువస్తే.. పార్లమెంట్‌లో అందరూ మద్దతు తెలిపేవారని అన్నారు. అయితే మహిళా బిల్లు పేరుతో డీలిమిటేషన్ బిల్లు తీసుకువచ్చి దక్షిణాదికి అన్యాయం చేయాలని చూశారు. ప్రధాని మోదీ.. ఉత్తర, దక్షిణ భారత్ మధ్య అంతరాలు సృష్టించే విధానాన్ని విరమించుకోవాలన్నారు. మహిళా రిజర్వేషన్ల బిల్లుపై మాకు చిత్తశుద్ధి ఉంది. 2023 నాటి మహిళా బిల్లును పార్లమెంట్‌లో పెట్టాలి. ఆ బిల్లు పెడితే మద్దతు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాం. ఇందులోనూ ఎస్సీ, ఎస్టీ ఓబీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి. మహిళా రిజర్వేషన్ల బిల్లు విషయంలో రాజకీయం చేయాల్సిన అవసరం లేదని సీఎం రేవంత్ అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రధాని నరేంద్ర మోదీ సర్కార్ నిజాయితీగా తీసుకురాలేదని రేవంత్ రెడ్డి అన్నారు. మూడు బిల్లుల పేరుతో డీలిమిటేషన్ అమలుకు కుట్ర చేశారని ఆరోపించారు. రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ కుట్ర చేసిందని.. దక్షిణాదికి జరిగే అన్యాయాన్ని లోక్ సభ సాక్షిగా అడ్డుకున్నామని పేర్కొన్నారు. విపక్షాల ఐక్యతతో మోదీ సర్కార్ ఓడిపోయిందన్నారు. ఇది రాజకీయ ఓటమి కాదని, బీజేపీ విధానాల ఓటమి అంటూ వ్యాఖ్యానించారు. మహిళా రిజర్వేషన్ల బిల్లు ఇప్పటికే పాసైందని.. చిన్న సవరణలతో రిజర్వేషన్లు అమలు చేయవచ్చని రేవంత్ అన్నారు. రిజర్వేషన్లు తొలగించేందుకే బీజేపీ కుట్ర చేసిందని.. బీజేపీకి 400 సీట్లు వచ్చి ఉంటే రాజ్యాంగాన్ని మార్చేవారని తీవ్రంగా మండిపడ్డారు. విపక్షాలపై బురద జల్లేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని విమర్శించారు. 2023 మహిళా బిల్లును యథాతథంగా అమలు చేయాలని బీజేపీకి సూచించారు. అలా చేస్తే ఇండి కూటమి ఏకగ్రీవంగా మద్దతు ఇచ్చేందుకు సిద్ధమని ఆయన పేర్కొన్నారు. దక్షిణాది రాష్ట్రాలను ఒప్పించి తీసుకువచ్చే బాధ్యత తనదని ఈ సందర్భంగా రేవంత్ హామీ ఇచ్చారు. మహిళా రిజర్వేషన్లపై తమకు చిత్తశుద్ధి ఉందని, యూపీ ఎన్నికల్లోపు వాటిని అమలు చేయాలని ముఖ్యమంత్రి డిమాండ్ చేశారు. దీంతో ప్రజల్లో ఎవరికి మద్దతు ఉందో ప్రజాక్షేత్రంలోనే తేలుతుందని రేవంత్ రెడ్డి సవాల్ చేశారు. బిల్లును అడ్డుకోకుంటే డీలిమిటేషన్ పేరుతో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసేవారని ధ్వజమెత్తారు. నార్త్, సౌత్ మధ్య అంతరాలు పెట్టే విధానం ఇకనైనా మార్చుకోవాలని బీజేపీకి సీఎం రేవంత్ రెడ్డి హితవుపలికారు. ఇకపోతే బీజేపీతో పొత్తు పెట్టుకున్న పార్టీల మనగడ భవిష్యత్తులో కష్టంగా ఉంటుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. తెలుగుదేశం, చంద్రబాబు నాయుడు పరిస్థితి కూడా అలాగే అవుతుందని పేర్కొన్నారు. నితీశ్ కుమార్, ఏక్ నాథ్ షిండేలా పరిస్థితి మనం ఇప్పుడు చూస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం బీజేపీకి కేంద్రంలో సీట్లు తక్కువగా ఉన్నాయి కాబట్టి టీడీపీకి ఇంపార్టెన్స్ ఇస్తోందని పేర్కొన్నారు. లోక్‌సభ, రాజ్యసభ ఉన్నది చట్టాలు చేయడానికి మాత్రమేనని చెప్పుకొచ్చారు. వాటిని ఇంప్లిమెంట్ చేసేది స్థానికంగా ఉండే రాష్ట్ర ప్రభుత్వాలు అధికార యంత్రాంగమని తెలిపారు. 2/3 మెజార్టీ వచ్చినంత మాత్రాన అన్నింటిని చట్టాలు చేయలేమని పేర్కొన్నారు. కేంద్రంలో మెజార్టీ ఉందని ప్రధానిగా ఉన్న ఎవరైనా తనకు తనకు రాజుగా 2/ 3 మెజార్టీతో చట్టం చేసుకుంటే ఒప్పుకోరు కదా అని ప్రశ్నించారు. డిక్టేటర్‌షిప్‌ని ఎవరు ఒప్పుకోరని చెప్పారు. ఏపీలో ప్రతిపక్షానికి కేవలం 11 సీట్లే ఉన్నాయని తెలిపారు. 2011 జనాభా లెక్కల ప్రకారం మహిళలకు రిజర్వేషన్ కల్పించాలని సీఎం రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు.

# రాజకీయ పునరేకీకరణ ప్రారంభమయ్యింది

**మొదటిపేజీ తరువాయి**

ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఆత్మగౌరాన్ని దెబ్బ తీసిన ఎంపీ విషయంలో బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని వెల్లడించారు. బడేబాయి, చోటే బాయి బంధం మరో సారి బయటపడిందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఎంపీ లు పార్లమెంట్లో లేని లోటు నిన్న స్పష్టంగా కన్పించిందని హరీశ్‌రావు వెల్లడించారు. తెలంగాణ ఉద్యమం, ప్రజల మీద విషం చిమ్మే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. భారత్ – పాక్ విభజనతో తెలంగాణ ఏర్పాను పోల్చుతారా అంటూ మాజీ మంత్రి మండిపడ్డారు. ఇది తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిందన్నారు. పార్లమెంట్‌లో బిల్లు పాస్ అయి.. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యిందని హరీశ్ రావు తెలిపారు. ఎంపీ తప్పు మాట్లాడితే.. క్షమాపణ చెప్పాల్సింది పోయి వెనుకేసుకుని వస్తున్నారని మండిపడ్డారు. లోక్ సభలో బీఆర్ఎస్ ఎంపీలు లేని లోటు తెలుస్తోందన్నారు. బీజేపీ ఎంపీ వ్యాఖ్యలపై కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు పెదవులు మూసుకుని కూర్చున్నారని మండిపడ్డారు. తేజస్వి సూర్య మూతి పగిలే సమాధానం చెప్పలేకపోయారని అన్నారు. తెలంగాణ ప్రజల మనోభావాలను గాయపరిచారన్నారు. మహిళా బిల్లు విషయంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు నాటకామాడుతున్నాయని విమర్శించారు. ఎంపీ తేజస్వి యాదవ్ వ్యాఖ్యలను సీఎం రేవంత్ ఇప్పటి వరకు ఖండించలేదని,రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం రాబోతుందని, దానికి నిదర్శనం బీఆర్ఎస్‌లో జీవన్ రెడ్డి చేరిక అని స్పష్టం చేశారు. రాజకీయల్లో విలువలతో



కూడిన రాజకీయం చేసిన వ్యక్తి జీవన్ రెడ్డి అని కొనియాడారు.మహిళా బిల్లును డీలిమిటేషన్‌తో ఎందుకు ముడి పెట్టారని ప్రశ్నించారు. మెజారిటీ లేకున్నా బిల్లు పెడతారా అని నిలదీస్తూ.. రాజకీయం కోసమే బిల్లు ప్రవేశపెట్టారని మాజీ మంత్రి హరీశ్ రావు వ్యాఖ్యలు చేశారు. మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు టి.జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరబోతున్న సందర్భంగా జిల్లాలో పండుగ వాతావరణం కనిపిస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ నెల 20న జగిత్యాలలో జరగనున్న కేసీఆర్ ' ప్రజా ఆశీర్వాద సభ' ఏర్పాట్లను మాజీ మంత్రి హరీష్‌రావు, కొప్పుల ఈశ్వర్ , ఎమ్మెల్సీ రమణ, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తదితరులతో కలిసి పరిశీలించారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో రాజకీయ పునారేకీకరణ జరుగుతుందని వెల్లడించారు. జగిత్యాల నుంచి బీఆర్ఎస్ జైత్రయాత్ర ప్రారంభం అవుతుందని, జగిత్యాల నుంచి బీఆర్ఎస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందని దీమాను వ్యక్తం చేశారు.కేసీఆర్ బయటకు వస్తే గుంట నక్కలు బయపడుతున్నాయని పేర్కొన్నారు.కేసీఆర్ జగిత్యాలలో సభ ఉంటే మేడి గడ్డలో రేవంత్ సభ ఏర్పాటు చేసుకున్నాడని విమర్శించారు. రేవంత్ హైట్‌లో చిన్న అనుకున్న. కానీ రేవంత్‌ది చిన్న మెదడని, ఇక్కడ ఉన్న ఎమ్మెల్యే హై బ్రిడ్, క్రాస్ బ్రిడ్ ఎమ్మెల్యేనా అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసిన కేసీఆర్ సభ విజయవంతమవుతుందని, కేసీఆర్ సీఎం కావడం ఖాయమని అన్నారు. ఈనెల 20న కేసీఆర్ సాయంత్రం 5,30 నిముషాలకు చేరుకుంటారని వివరించారు. సుమరు గంట సేపు కేసీఆర్ సభ ఉంటుందని కేటీఆర్ వెల్లడించారు.

# రెండోవిడత రైతుభరోసా విడుదలకు సిద్ధం

**హైదరాబాద్, ఏప్రిల్ 18 :** తెలంగాణ రైతులకు ప్రభుత్వం శుభవార్త తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'రైతు భరోసా'పథకం రెండో విడత నిధుల విడుదలకు ముహూర్తం ఖరారైంది. ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది రైతులకు పెట్టుబడి సాయం అందనుంది.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు సంక్షేమమే ధ్యేయంగా కీలక నిర్ణయం తీసుకున్నారు. వానాకాలం సాగుకు అన్నదాతలు సిద్ధమవుతున్నారు. ఈ క్రమంలో రైతు భరోసా నిధులు విడుదల చేయాలని సీఎం నిర్ణయించారు. భూపాలపల్లి జిల్లా కాటారంలో ఈనెల 20వ తేదీన నిర్వహించనున్న భారీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఈ నిధులను విడుదల చేయనున్నారు. బటన్ నొక్కి నేరుగా రైతుల బ్యాంక్ ఖాతాల్లోకి నగదును జమ చేయనున్నారు. రెండో విడత నిధుల విడుదల ద్వారా రాష్ట్రంలోని మెజారిటీ రైతులకు లబ్ధి చేకూరనుంది. ప్రతి ఎకరానికి రూ. 6,000 చొప్పున పెట్టుబడి సాయం అందనుంది. ఈ విడతలో 45,11,947 మంది రైతులకు ప్రయోజనం చేకూరనుంది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.50 కోట్ల ఎకరాలకు ఈ సాయం వర్తించనుంది. ప్రభుత్వం రైతు భరోసా కోసం భారీగా నిధులను వెచ్చిస్తోంది. దీనికి సంబంధించిన గణాంకాలు కింది విధంగా ఉన్నాయి. ఇప్పటికే ప్రభుత్వం రూ. 3,590 కోట్లను రైతుల ఖాతాల్లో సక్సెస్‌ఫుల్‌గా జమ చేసింది. 20వ తేదీన రూ. 5,653 కోట్లు జమ కానున్నాయి. మొత్తం 73 లక్షల మంది రైతులకు ఈ పథకం ద్వారా ప్రయోజనం చేకూరనుంది.

# విపక్షాలు జీవితాంతం చింతిస్తాయి

**మొదటిపేజీ తరువాయి**

చెల్లించుకుంటాయని వ్యాఖ్యానించారు. ఈ విషయాన్ని కప్పిపుచ్చుకోవడానికి సాకులు వెతుకుతున్నారని విమర్శించారు. ప్రతిపక్ష పార్టీలు మహిళలకు వ్యతిరేకమనే విషయాన్ని ప్రతి గ్రామానికి చేరేలా తెలియజేయాలని పిలుపునిచ్చారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ 131వ రాజ్యాంగ సవరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం శుక్రవారం లోక్‌సభలో ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. అయితే, 298–230 ఓట్ల తేడాతో ఇది వీగిపోయింది. ఇకపోతే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. కరవు భత్యం (డీఏ) 2 శాతం పెంచడానికి నిర్ణయం తీసుకుంది. దీనికి కేంద్ర క్యాబినెట్ ఆమోద ముద్ర వేసింది. ఏటా రెండుసార్లు కేంద్ర ప్రభుత్వం డీఏను సవరిస్తుంది. పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా ఉద్యోగులు, పెన్షనర్లకు ఈ భత్యాన్ని అందజేస్తారు. ఏటా జనవరి, జులైలో ఈ సవరింపు ఉంటుంది. అయితే ఈసారి డీఏ పెంపు ప్రకటన ఆలస్యమైంది. దాంతో ఉద్యోగుల నుంచి ఆందోళన వ్యక్తమైంది. అలాగే ఈ క్యాబినెట్ సమావేశంలో సావరిన్ మారిటైమ్ ఫండ్ ఏర్పాటుకు కూడా ఆమోదం లభించింది. దీనికోసం రూ.13వేల కోట్లు కేటాయించనున్నారు. దీనికింద భారత జెండా నౌకలు, భారత్ నుంచి రాకపోకలు సాగించే నౌకలకు బీమా కవరేజీ అందించడమే లక్ష్యం. పశ్చిమాసియా ఉద్రిక్తతలతో హర్మూజ్ జలసంధిలో రవాణా నౌకలపై దాడులు జరిగిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ నిధిని ఏర్పాటుచేయడం గమనార్హం.

# పవన్ కల్యాణ్‌కు శస్త్రచికిత్స

**మొదటిపేజీ తరువాయి**

ఉండగా తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయనను వెంటనే ఆసుపత్రికి తరలించారు. వ్యక్తిగత వైద్యుల సూచన మేరకు శుక్రవారం నాటి అధికారిక కార్యక్రమాలను కూడా పవన్ కల్యాణ్ రద్దు చేసుకున్నారు. ఆసుపత్రిలో ఆయనకు వైద్య పరీక్షలతో పాటు ఎంఆర్ఐ కూడా నిర్వహించారు. రిపోర్టులను సమీక్షించిన వైద్యులు, శస్త్రచికిత్స అవసరమని నిర్ధారించి విజయవంతంగా పూర్తి చేశారు. వారం నుంచి పది రోజుల పాటు విశ్రాంతి తీసుకున్న తర్వాత పవన్ కల్యాణ్ తిరిగి అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనవచ్చని వైద్యులు తెలిపారు. అయితే, ఆయన పూర్తిస్థాయిలో కోలుకోవడానికి గణనీయమైన సమయం పడుతుందని, దీర్ఘకాలికంగా జాగ్రత్తలు పాటించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ వివరాలను జనసేన అధ్యక్షుడి రాజకీయ కార్యదర్శి పి. హరిప్రసాద్ ఒక ప్రకటనలో వెల్లడించారు.కాగా, పవన్ కల్యాణ్‌కు హైదరాబాద్ అపోలో ఆసుపత్రిలో శస్త్రచికిత్స నిర్వహించినట్టు తెలుస్తోంది.

# హర్మూజ్‌పై మళ్లీ పీటముడి

**(మొదటిపేజీ తరువాయి)**

ప్రకటించింది. అమెరికా తన నిర్బంధాన్ని ఎత్తివేయకపోతే జలసంధి పూర్తిగా తెరవబోమని ఇరాన్ తేల్చి చెప్పింది. హోర్ముజ్‌ను తెరిచినప్పటికీ ఇరాన్ నౌకలపై తమ దిగ్బంధనం కొనసాగుతుందని ట్రంప్ ప్రకటించడం ఉద్రిక్తతలను పెంచింది. హోర్ముజ్ జలసంధి గురించి, శాంతి ఒప్పందం గురించి ట్రంప్ సోషల్ మీడియాలో చేస్తున్న పోస్టులన్నీ అబద్దాలేనని, దౌత్య చర్చలపై ముందుకు సాగుతుండగా ఇలాంటి తప్పుడు సమాచారాన్ని ఇరాన్ అంగీకరించదని ఆ దేశ పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ ఘాలిబఫ్ పేర్కొన్నారు. కాగా, అమెరికా–ఇరాన్ మధ్య ఏప్రిల్ 20న రెండో దఫా శాంతి చర్చలు జరగబోతున్నట్టు వార్తలు వస్తున్నాయి. పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్ వేదికగానే ఇవి జరగబోతున్నట్టు ఇరాన్ మీడియా పేర్కొంటోంది. అయితే ఈ శాంతి చర్చలు వేదిక, తేదీ గురించి అమెరికా ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు. ఈ క్రమంలో హర్మూజ్ జలసంధిని తెరుస్తామని ప్రకటించిన ఇరాన్ మళ్లీ ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంది. శనివారం తాజాగా మళ్లీ మూసివేస్తున్నట్లు ప్రకటించింది. ఇరాన్ ఓడరేవులపై అమెరికా దిగ్బంధనం ఉన్నంత వరకు హర్మూజ్ జలసంధిని మూసివేసి రవాణాను అడ్డుకుంటామని ఇరాన్ అమెరికాను హెచ్చరించింది. అమెరికాతో ఇరాన్ అణు ఒప్పందానికి వచ్చే వరకు ఈ జలసంధి దిగ్బంధనం కొనసాగుతుందని ట్రంప్ ప్రకటించిన కొన్ని గంటల్లోనే ఇరాన్ హర్మూజ్‌ని మూసివేస్తున్నట్లు ప్రకటించింది.కాగా, ట్రంప్ శనివారం 'కొన్ని మంచి వార్తలున్నాయని చెప్పుకొచ్చారు. బుధవారంలోగా ఒప్పందం కుదరకపోతే యుద్ధంలో కాల్పుల విరమణను పొడిగించకపోవచ్చని ఆయన అన్నారు. ట్రంప్ వ్యాఖ్యల అనంతరం ఇరాన్ ఈ నిర్ణయం తీసుకుంది.

# జర్నలిస్టులు ఉగ్రవాదులా?

**(మొదటిపేజీ తరువాయి)**

ఇది జంగిల్ రాజ్ కాదా అని ఆయన ప్రశ్నించారు.సీనియర్ జర్నలిస్టులైన పూడి శ్రీహరి, కేవీఆర్‌లపై ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును తీవ్రంగా ఖండిస్తున్నట్టు జగన్ తెలిపారు. "బీసీ వర్గానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ పూడి శ్రీహరి చేసిన తప్పేంటి? అతనిపై అక్రమ కేసులు పెట్టి, ఇంట్లో సోదాలు చేయడానికి అతనేమైనా ఉగ్రవాదా? టెర్రరిస్టా?" అని జగన్ ప్రశ్నించారు. అదేవిధంగా, తెలంగాణకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ కేవీఆర్ ఇంట్లో లేని సమయంలో ఆయన కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేయడం రెడ్‌బుక్ పాలనకు నిదర్శనమని ఆరోపించారు. పొలిటికల్ గవర్నెన్స్ ముసుగులో ఇలాంటి అరాచకాలకు పాల్పడతారా అని నిలదీశారు.గడిచిన రెండేళ్లలో మహిళలు, బాలికలపై జరిగిన ఎన్నో దాడుల ఘటనల్లో నిందితులపై చర్యలు తీసుకోని ప్రభుత్వం, తమను ప్రశ్నించిన వారిపై మాత్రం వెంటనే కేసులు పెడుతోందని జగన్ విమర్శించారు. "మీ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు మహిళలపై అత్యాచారాలు, హత్యలు చేసినా వారిపై చర్యలు తీసుకోలేదు. కానీ, వాస్తవాలు మాట్లాడితే మీకు ఎందుకు అంత ఉలుకు?" అని ప్రశ్నించారు.

# 20నుంచి 26 వరకు వెల్ఫేర్ వీక్

**(మొదటిపేజీ తరువాయి)**

క్షుణ్ణంగా పర్యవేక్షించి సమగ్ర నివేదికను ప్రభుత్వానికి అందించాలని ఘోష్ సూచించారు. ప్రజాప్రతినిధు లను అన్ని కార్యక్రమాల్లో చురుకుగా భాగస్వామ్యం చేయాలని, తద్వారా విస్తృత ప్రచారం, పారదర్శకత పెరుగుతుందని ప్రణాళిక కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ తెలిపారు. ప్రభుత్వ ప్రధాన పథకాలు సంక్షేమ కార్యక్రమాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలని అన్నారు. వ్యవసాయ కార్యదర్శి సురేంద్ర మోహన్, సిహెచ్. ప్రియాంక, ఇతర అధికారులు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

# తారెత్తిస్తున్న ఎండలు..
# కెరమెరిలో 44.6 డిగ్రీల ఉష్ణోగ్రత



**హైదరాబాద్,ఏప్రిల్ 18 :**రాష్ట్రవ్యాప్తంగా ఎండలు తారెత్తిస్తున్నాయి. శనివారం కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరిలో 44.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. నిజామాబాద్ జిల్లా మెండోరాలో 44.5 డిగ్రీలు, జగిత్యాల జిల్లా ఉండపల్లిలో 44.4 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని తెలిపింది.వచ్చే మూడ్రోజుల్లో మోస్తరు వర్షాలు కురుస్తాయని పేర్కొన్నది. ఆదివారం రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రికొత్తగూడెం జిల్లాల్లో మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని, సోమవారం పలు జిల్లాల్లో వడగండ్ల వర్షాలు కురిసే అవకాశమున్నదని వెల్లడించింది.

## మోతే మండలంలో మరో ధాన్యం కొనుగోలు దారు కేంద్రం ను ప్రారంభించిన కీసర సంతోష్ రెడ్డి..



**మన సమగ్ర ప్రజావాణి న్యూస్ మోతే ఏప్రిల్ 18:** సూర్యాపేట జిల్లా, మోతే మండలం, తుమ్మలపల్లి గ్రామంలో ది హైద్రాబాద్ అగ్రికల్చర్ కో- ఆపరేటివ్ అసోసియేషన్ లి. (హకా) వారి అధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రంను, మోతే మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి గారి ఆధ్వర్యంలో, పరిసర గ్రామాల సమక్షంలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంతోష్ రెడ్డిగారు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు తూకాలలో పార దర్శకత ఉండాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలిగ వద్దని, కేంద్ర నిర్వాహకులకు సూచించినారు. వారి సొంత గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం కావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసినారు. ఈ కొనుగోలు కేంద్రం నిర్వాహకుడు రణబోతు ముకేష్ రెడ్డి మాట్లాడుతు కొనుగోలు కేంద్రానికి వచ్చిన ప్రతి ధాన్యపు గింజను కొంటామని, ప్రజలకు ఎటువంటి లోటుపాట్లు రానివ్వమని హామి ఇచ్చినారు. ఇట్టి కార్యక్రమంలో తుమ్మలపల్లి గ్రామ సర్పంచ్ వాసంశెట్టి కిషన్ రావు అరుణ, మామిళ్ళగూడెం గ్రామసర్పంచ్ కొరివి వీరాస్వామినాగమణి, కొట్టగూడెం గ్రామ సర్పంచ్ జి. శేషిరెడ్డి, నంద్యాల అరుణ, శ్రీనివాసరావు, లింగారెడ్డి, వెంకటరెడ్డి, కొరివి సైదులు, నవిలె వీరాస్వామి, నరేష్ మరియు పరిసర గ్రామాల రైతులు పాల్గొనడం జరిగింది.

## ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తా:

- కౌన్సిలర్ ఇల్లందుల రజిని కృష్ణమూర్తి






**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఏప్రిల్ 18:** పెద్దపల్లి పట్టణంలోని కమాన్ రోడ్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా అభివృద్ధి చేసేందుకు అన్ని విధాలా సహకరిస్తానని 29వ వార్డు కౌన్సిలర్ ఇల్లందుల రజిని కృష్ణమూర్తి తెలిపారు. శనివారం పాఠశాలలో నిర్వహించిన వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల భవిష్యత్ కోసం తన వంతు కృషి కొనసాగిస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న కౌన్సిలర్ ఇల్లందుల రజిని కృష్ణమూర్తిని పాఠశాల ఉపాధ్యాయులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మజా రాణి, పెద్దపల్లి క్లస్టర్ సీఆర్పీ బాలసాని వెంకటేశం, ఉపాధ్యాయులు శ్యామల, స్రవంతి, అనూష, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక లో భాగంగా అర్రైవ్ - అలైవ్

- డి.టి.ఓ . జె .శ్రీనివాస్



**ప్రజావాణి ఏప్రిల్:18 కామారెడ్డి జిల్లా ప్రతినిధి :** ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక లో భాగంగా అర్రైవ్ - అలైవ్ కార్యక్రమం బాన్సువాడ బస్ డిపో లో జరిగినది. డి టి ఓ .శ్రీనివాస్ ఆదేశాల మేరకు సహాయక మోటార్ వెహికల్స్ తనిఖీ అధికారులు .రజినీ భాయి, ఉదయ్ కుమార్ రోడ్డు భద్రత, ప్రమాదాలపై అవగాహన పై మాట్లాడారు. భద్రతా ప్రమాణాలు పాటించాలి అని, ట్రాఫిక్ రూల్స్ కి లోబడి రహదారి ని ఉపయోగించి సురక్షితంగా గమ్యానికి చేరాలి అని వివరించారు. ఈ కార్యక్రమంలో లో ఆర్టీసీ సిబ్బంది, డ్రైవర్ లు, టెక్నీషియన్లు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పీ.ఎం శ్రీ గడ్డిపల్లి మోడల్ కళాశాలలో ప్రత్యేక తరగతులు




**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 18** పి. ఎం.శ్రీ గడ్డిపల్లి మోడల్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ఇంప్రూవ్మెంట్ మరియు ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాల్సిందిగా, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ "నవీన్ నికోలస్" మరియు అడిషనల్ డైరెక్టర్ "శ్రీనివాసాచారి" సూచనల మేరకు విద్యార్థులకు, ప్రత్యేకంగా ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రత్యేక తరగతులు నిర్వహించి, విద్యార్థుల సందేహాలను తీర్చడమే కాకుండా, వారికి మంచి మార్కులు వచ్చేలా శిక్షణ ఇస్తున్నామని, పీ.ఎం శ్రీ గడ్డిపల్లి మోడల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ "డాక్టర్ జె. ప్రసన్నకుమారీ" పేర్కొన్నారు. విద్యార్థినులకు హాస్టల్ వసతి కలదు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు అత్యధికమార్కులు సాధించాలని అభిలషించారు.

## గ్లోబస్ ఇంటర్నేషనల్ పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే





**చిలుకూరు ఏప్రిల్18(ప్రజావాణి):** చిలుకూరు మండల పరిధిలోని గ్లోబస్ ఇంటర్నేషనల్ స్కూల్ నందు ప్రాథమిక విద్యను అభ్యసించే చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి విద్యార్థికి వారి యొక్క ప్రతిభను గుర్తించి సర్టిఫికెట్, మెమెంటో బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఇటువంటి కార్యక్రమాల వల్ల విద్యార్థుల్లో సానుకూల దృక్పథం, ఆత్మవిశ్వాసం పెంపొందించబడతాయని పాఠశాల ప్రిన్సిపాల్ ఉపేందర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు అరుణ, భవాని, లక్ష్మీ, కమ్రునిస, పిఈటి షరీఫ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులచే నిర్వహించబడిన సాంస్కృతి కార్యక్రమాలు, నృత్యాలు, నాటికలతో అలరించారు..

# ఈనెల 20న సీఎం రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలి

- సీఎం సభకు అధిక సంఖ్యలో హాజరుకావాలి:
- ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణరావు

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఏప్రిల్ 18:** ఈనెల 20వ తేదీన మంథని నియోజకవర్గంలోని కాటారం మండల కేంద్రంలో జరగనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని, అధిక సంఖ్యలో ప్రజలు హాజరుకావాలని ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణరావు పిలుపునిచ్చారు. శనివారం సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలోని యశోద నరహరి ఫంక్షన్ హాల్, కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్, ఓదెల మండలం పోత్కపల్లి గ్రామంలో మండల, పట్టణ కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, కాంగ్రెస్ ముఖ్య నాయకులతో నిర్వహించిన సమావేశాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్



రెడ్డి పర్యటనను సఫలం చేసే దిశగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. సభకు పెద్ద ఎత్తున జన సమీకరణ చేపట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా



గ్రంథాలయ సంస్థ చైర్మన్, మున్సిపల్ చైర్మన్, పలు మండల పార్టీ అధ్యక్షులు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు, గ్రామాల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వే హానరోరియం చెల్లించాలి

**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (ఏప్రిల్ 18):** రాష్ట్ర ప్రభుత్వం 2024 నవంబర్ లో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే విధులలో పాల్గొన్న ఎన్యుమరేటర్స్ కు నేటి వరకు హానరోరియం చెల్లించకపోవడం విచారకరమని, వెంటనే చెల్లించాలని, ఉపాధ్యాయ సంఘాల నాయకులు టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు గుగులోత్ హరిలాల్ నాయక్, పిఆర్టియు టీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు గుగులోత్ మోతిలాల్ నాయక్, టీజీటీటీఎఫ్ మండల అధ్యక్షుడు బాదావత్ పూల్ సింగ్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముత్యాలంపాడు ఎక్స్ రోడ్ లోని రైతు వేదికలో ఉపాధ్యాయులకు జరుగుతున్న 2027 సెన్సస్ విధుల శిక్షణా తరగతులలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో వారు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఉపాధ్యాయులతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేయించుకొని, వారికి ఒక్కొక్కరికి పదివేల రూపాయల చొప్పున చెల్లించవలసిన హానరోరియం ఒకటిన్నర సంవత్సరాలు అయినప్పటికీ చెల్లించకపోవడం బాధాకరమని, వెంటనే చెల్లించాలని, రాష్ట్రం మొత్తం మీద సుమారు 50 కోట్ల రూపాయలు మాత్రమే అవుతున్నప్పటికీ వాటిని సర్దుబాటు చేయాలనే ఆలోచన ప్రభుత్వం చేయడం లేదని, ఇది ప్రభుత్వానికి పెద్ద భారం కాదని, ఉపాధ్యాయ సంఘాలు అనేకసార్లు ప్రాతినిధ్యాలు చేసినప్పటికీ చెల్లిస్తామని చెబుతూ, చెల్లించకుండా ఉండడం సరైనది కాదని అన్నారు. వెంటనే చెల్లించకపోతే ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.వెంకట్ రామ్, యం.మోహన్ రావు, డి.వీరన్న, కె.భిక్షమయ్య, జి.రాంబాబు, బి.సునీత, శ్రీలక్ష్మి, సుభద్ర, రాధ, అంజలి, రామకోటేశ్వరి, సరస్వతి, అబ్బయ్య, సులోచన, వాలమ్మ, వెంకటేశ్వర్లు, బాలు, మూన, రాంబాబు, శంకర్, బాలాజీ పాల్గొన్నారు.

# కాంటూర్ సాకులు వద్దు.. నిర్వాసితులందరికీ న్యాయం చేయాల్సిందే!

**ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం ఏప్రిల్. 18:** పోలవరం జిల్లా చింతూరు డివిజన్ ?కూనవరం మండల ముంపు గ్రామాలను ఒకే యూనిట్‌గా గుర్తించాలి సిపిఎం నేత మేకల నాగేశ్వరరావు డిమాండ. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పేరుతో వేలాది కుటుంబాలను రోడ్డున పడేయడం అమానుషమని, కాంటూర్ లెక్కలతో సంబంధం లేకుండా కూనవరం మండలంలోని ముంపు గ్రామాలన్నింటికీ తక్షణమే పూర్తిస్థాయి పరిహారం చెల్లించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సున్నం రాజులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం టేకుల బోరు సిపిఎం కార్యాలయం నందు నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఆయన ప్రభుత్వ వైఖరిపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరరావు మాట్లాడుతూ కాంటూర్ లెక్కల అశాస్త్రీయత వరదలు వచ్చినప్పుడు వరద కాంటూర్ లెక్కలు చూసి రాదని, పక్కపక్కనే ఉన్న గ్రామాల్లో ఒకరికి పరిహారం ఇచ్చి మరొకరిని విస్మరించడం వివక్షాపూరితమని ఆయన విమర్శించారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ నిర్వాసితులకు మెరుగైన పునరావాసం




మరియు నష్టపరిహారం అందించిన తర్వాతే ప్రాజెక్టు పనులు ముందుకు సాగనివ్వాలని స్పష్టం చేశారు. 18 ఏళ్లు నిండిన ప్రతి యువతీ యువకుడిని ప్రత్యేక యూనిట్‌గా గుర్తించి, ఎటువంటి 'కట్ ఆఫ్ డేట్' నిబంధనలు లేకుండా పరిహారం అందించాలి. త్యాగధనులను గౌరవించండి దేశాభివృద్ధి కోసం భూములిచ్చిన నిర్వాసితులను భిక్షగాళ్లలా చూడవద్దని, వారి హక్కులను కాపాడటం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కనీస బాధ్యత అని గుర్తు చేశారు. ప్రభుత్వానికి హెచ్చరిక రాజకీయ పబ్బం గడుపుకోవడానికి నిర్వాసితుల జీవితాలతో ఆడుకోవద్దని మేకల నాగేశ్వరరావు హెచ్చరించారు. ప్రభుత్వాలు తమ మొండి వైఖరిని వీడకుంటే, నిర్వాసితులందరినీ ఏకం చేసి భారీ ఎత్తున ఉద్యమిస్తామని పిలుపునిచ్చారు."కాంటూర్ సాకులు చెప్పి పరిహారంలో కోత విధిస్తే సహించేది లేదు. నిర్వాసితుల పక్షాన నిలబడటమే ఉద్యమిస్తామని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు పాయం సీతారామయ్య, మండల కార్యదర్శి బాబు బర్రయ్య, కర్నాటి శ్రీనివాసరావు, ప్రజా ప్రతినిధులు మడకం నాగమణి, బొగ్గ రామారావు బొగ్గ వెంకమ్మ అమ్మాజీ జయ సుధా, మండల నాయకులు నానుపల్లి వెంకటేశ్వరరావు, తాళ్లూరి శ్రీనివాసరావు, మడెం బాబురావు, ఆవుల ఉపేంద్ర, మురళి, కొన్నవరం టౌన్ శాఖ సెక్రెటరీ కొండ ఈశ్వర్, తెలగాని నాగరాజు బొగ్గ సుబ్బయ్య తదితరులు పాల్గొని తమ మద్దతు తెలిపారు. పోలవరం నిర్వాసితుల సమస్య కేవలం ఆర్థికపరమైనది మాత్రమే కాదు, అది వేలాది గిరిజన, గిరిజనేతర కుటుంబాల మనుగడకు సంబంధించినది. అధికారులు, ప్రభుత్వం ఇప్పటికైనా క్షేత్రస్థాయి వాస్తవాలను గ్రహించి మానవీయ కోణంలో నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉంది

# రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆందోల్ నియోజకవర్గ పర్యటన

- జోగిపేట పాలిటెక్నిక్ కాలేజీలో సుమారు 75 లక్షల రూపాయల సిఎస్ఆర్ నిధులతో ఏర్పాటు చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు.

**మన సమగ్ర ప్రజావాణి ఏప్రిల్ 18 సంగారెడ్డి జోగిపేట** పర్యటన లో బాగంగా చౌటకూర్ మండలం శివంపేట్ లోని జోగిపేట పాలిటెక్నిక్ కళాశాలలో న్యూలాండ్ ఫౌండేషన్ సీఎస్ఆర్ రూ. 43 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన మెకానికల్ వర్క్‌షాప్ షెడ్‌ను మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రారంభించారు. పాలిటెక్నిక్ కాలేజీలో డి ఎం ఎఫ్.టి 6లక్షల రూపాయలతో ఏర్పాటుచేసిన High Mast LED 4 స్ట్రీట్ లైట్లను ప్రారంభించారు. అనంతరం, 26 లక్షల రూపాయలతో తోషిబా కంపెనీ సి ఎస్ ఆర్ నిధులతో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్ ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...జోగిపేట పాలిటెక్నిక్ కాలేజీ కి ఇప్పటివరకు 2 కోట్ల 35 లక్షల 75 వేల రూపాయల సీఎస్ఆర్ నిధులను వెచ్చించి పలు అభివృద్ధి పనులను చేపట్టమన్నారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య , వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ సందర్భంగా పాలిటెక్నిక్ అభివృద్ధిపై కాలేజీ విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం లో పాల్గొన్నారు. పాలిటెక్నిక్ కాలేజీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. పాలిటెక్నిక్ కాలేజీలో గర్ల్స్ హాస్టల్ నిర్మాణానికి, ఇతర విభాగాల వర్క్ షెడ్ ల నిర్మాణానికి కృషి చేస్తామన్నారు.









ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, అదనపు కలెక్టర్ పాండు, సర్పంచ్ సంధ్యారాణి, న్యూ ల్యాండ్ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ డివి రెడ్డి, ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆందోల్ - జోగిపేటలో గ్రంథాలయ భవన మొదటి అంతస్తుకు ప్రారంభోత్సవం చేసిన మంత్రి దామోదర్ రాజనర్సింహ.

**మన సమగ్ర ప్రజావాణి ఏప్రిల్ 18 సంగారెడ్డి జోగిపేట్ద:** రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆందోల్ - జోగిపేటలో 53 లక్షల రూపాయలతో డి ఎం ఎఫ్ టి నిధులతో నిర్మించిన గ్రంథాలయ భవన మొదటి అంతస్తు కు ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి, ఏఎంసీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ జగన్ మోహన్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ చిట్టిబాబు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





మన సమగ్ర
ప్రజావాణి
తెలుగు డైలీ
ఆదివారం, ఏప్రిల్ 19, 2026



# పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో క్లిష్ట శస్త్రచికిత్స విజయవంతం

**● సూపర్ డెంట్ డా శ్రీధర్**



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి ఏప్రిల్ 18** పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి క్లిష్టమైన శస్త్రచికిత్సలకు నిలయంగా మరోసారి నిలిచింది. పెద్దపల్లికి చెందిన 14 ఏళ్ల బాలుడు వారం క్రితం కరీంనగర్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. మొదట ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స కోసం వెళ్లగా, ఇది అత్యంత క్లిష్టమైన సర్జరీ అని, భారీ ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు.దీంతో బాలుడి తల్లిదండ్రులు పెద్దపల్లి మాతా శిశు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్‌ను సంప్రదించగా, వెంటనే స్పందించిన ఆయన ఆర్థోపెడిక్ వైద్యులకు బాలుడిని చూపించారు. పరీక్షల్లో బాలుడి కుడి టిబియా (మోకాలి ఎముక) వెనుక-మధ్య భాగంలో తుక్కుతుక్కుగా విడిపోయిన అవల్షన్ ఫ్రాక్చర్‌తో పాటు మోకాలి అంతర్గత గాయాలు ఉన్నట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో కార్పొరేట్ ఆసుపత్రుల్లో నిర్వహించే ఖరీదైన టైటానియం స్క్రూలతో ఓపెన్ రిడక్షన్ అండ్ ఇంటర్నల్ ఫిక్సేషన్ (ORIF) శస్త్రచికిత్సను ప్రభుత్వ ఆసుపత్రిలోనే విజయవంతంగా నిర్వహించి బాలుడిని రక్షించారు. ఈ శస్త్రచికిత్సలో సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ కుమార్ గౌడ్, ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ వినయ్ కుమార్, అనస్తీషియా వైద్యుడు డాక్టర్ రామం పాల్గొన్నారు. విజయవంతమైన శస్త్రచికిత్సలో పాల్గొన్న వైద్య బృందం, ఓటీ సిబ్బందిని సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ అభినందించారు. ఈ సందర్భంగా ప్రజలు పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న నవజాత శిశు కేంద్రం సేవలు, 2డీ ఎకో, లాప్రోస్కోపిక్ శస్త్రచికిత్సలు, యూరాలజీ, రూట్ కెనాల్ సేవలను వినియోగించుకోవాలని ఆయన సూచించారు. సేవల్లో ఏవైనా ఇబ్బందులు ఎదురైతే నేరుగా సూపరింటెండెంట్, నర్సింగ్ సూపరింటెండెంట్ లేదా ఆర్ఎంఓను సంప్రదించవచ్చని తెలిపారు.అలాగే సానిటేషన్, వాష్‌రూమ్ శుభ్రత, డబ్బులు అడగడం వంటి సమస్యలు ఉంటే ఫిర్యాదు చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని సేవలు పూర్తిగా ఉచితమని, ఎవరికీ లంచం ఇవ్వొద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## శాయంపేటలో తహసీల్దార్ ఆకస్మిక తనిఖీలు.. ఎంజేపీ, కేజీబీవీ పాఠశాలల పరిశీలన





**ప్రజావాణి శాయంపేట :**మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో తహసీల్దార్ ప్రవీణ్ కుమార్ ప్రతి నెల తనిఖీలలోభాగంగా ఈరోజు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఎంజేపీ పాఠశాలను ముందుగా సందర్శించిన ఆయన, విద్యార్థులతో నేరుగా మాట్లాడారు. వారికి రోజూ అందుతున్న భోజనం నాణ్యత, మెనూ అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. అలాగే, వంటగదిని పరిశీలించి, హాస్టల్‌లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరా తీశారు.అనంతరం కేజీబీవీ బాలికల పాఠశాలను సందర్శించారు. అక్కడి పరిసరాల పరిశుభ్రత, భద్రతా ఏర్పాట్లు, తాగునీరు మరియు మరుగుదొడ్ల సదుపాయాలను పరిశీలించారు. విద్యార్థినులతో ముఖాముఖి మాట్లాడి వారి ఇబ్బందులు, ఆరోగ్య సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ తనిఖీ కార్యక్రమంలో ఎం జె పి ప్రిన్సిపాల్ రేవతి, కేజీబీవీ ప్రిన్సిపాల్ మాధవి రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నరు.

# కాంగ్రెస్ పార్టీ మహిళా రిజర్వేషన్లను అడ్డుకోవడం అత్యంత దుర్మార్గం

**● కాంగ్రెస్ పార్టీ కి వ్యతిరేకంగా నిరసన ధర్నా కార్యక్రమం**

**● భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి ఆధ్వర్యంలో**







**జమ్మికుంట ఏప్రిల్ 18 (ప్రజావాణి):**ఇల్లందకుంట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందిఈ సందర్బంగా మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి మాట్లాడుతూ దేశ చరిత్రలో మహిళా సాధికారత కోసం కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం తీసుకువచ్చిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లును లోక్‌సభలో కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించడం ఆ పార్టీ మహిళా వ్యతిరేక ధోరణికి పరాకాష్ట. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న మహిళా రిజర్వేషన్లకు మోక్షం లభిస్తున్న తరుణంలో, కేవలం రాజకీయ లబ్ధి కోసం కాంగ్రెస్ అడ్డుతగలడం దేశంలోని కోట్లాది మంది మహిళల ఆకాంక్షలను అవమానించడమేనియోజకవర్గాల పునర్విభజన ద్వారా చట్టసభలో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంచే చారిత్రక అవకాశాన్ని కాంగ్రెస్ కాలరాసింది. బయట మహిళా హక్కుల గురించి మాట్లాడుతూ పార్లమెంటులో బిల్లును అడ్డుకోవడం వారి ద్వంద్వ వైఖరికి నిదర్శనంమహిళలకు 33 శాతం రిజర్వేషన్లు దక్కకుండా చేస్తూ దేశ పరిపాలనలో వారి భాగస్వామ్యాన్ని అడ్డుకున్న కాంగ్రెస్ పార్టీకి రాబోయే రోజుల్లో మహిళా లోకం తగిన బుద్ధి చెబుతుంది. ఈ కార్యక్రమం లో మండల ప్రధానకార్యదర్శి గుత్తికొండ రాంబాబుకొత్త శ్రీనివాస్ ఇంగ్లే ప్రభాకర్.కంకణాల సురేందర్ రెడ్డిమహిళా మోర్చా అధ్యక్షులు గుడికందుల పావని చిట్ల పావని చింతల ఐలయ్య వివిధ మోర్చాల మండల అధ్యక్షులు ఏనుగు సురేందర్ రెడ్డి సోమిడి సురేందర్ తుపాకుల సతీష్ ఉప్పు దుర్గయ్య కొక్కుల దేవేందర్ రావుల విజయ్ బాబు దేవునూరి లచ్చన్నమేకల మురళి దుర్శెట్టి ఓంకార్.రావుల అశోక్ శనిగరపు శ్రవణ్ మర్రి చుక్కాల్ రెడ్డిఇంగ్లే రమేష్ చదువు సాయిరెడ్డి ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి చిట్ల శ్రీనివాస్ చీపతి శ్రీకాంత్ కోడం భరత్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజల సంక్షేమ అభివృద్ధి కోసం జనగణన



**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 18** గరిడేపల్లి మండలం ZPHS పొనుగోడు పాఠశాలలో గరిడేపల్లి తాసిల్దారు ఎన్ స్రవంతి ఆధ్వర్యంలో మొదటిరోజు ట్రైనింగ్ తీసుకుంటున్నా సూపర్వైజర్లు ఎనిమినేటర్స్ లకు తగు సూచనలు ఇస్తున్న మండల విద్యాధికారి పానుగోతు చత్రు నాయక్ ట్రైనర్లు చెప్పిన విధంగా చాలా జాగ్రత్తగా ప్రజల అభివృద్ధి కోసం జనగణన. కార్యక్రమంలో పాల్గొనగలరని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా సి.పి.ఓ కిషన్ గరిడేపల్లి మండలం , ASO గోపి, ట్రైనర్లు జి దయాకర్, ఆర్ రవీందర్, గారు ప్రధానోపాధ్యాయులు్.నర్స కుమారి పాల్గొన్నారు.

## ఉపాధి హామీ చట్టాని బలహీన పరుస్తున్న కేంద్రం

**● ఫోటోలు తీసే విధానాన్ని రద్దు చేయాలి**



**ప్రజావాణి శాయంపేట:**మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజీఎన్ఆర్ ఆజీఏ) అమలులో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతూ గ్రామీణ కార్మికుల జీవనోపాధిని దెబ్బతీస్తోందని " భారత జాతీయ కాంగ్రెస్ కార్మిక సంఘం " (ఐఎన్టియుసి) మండల అధ్యక్షులు మారపల్లి రాజేందర్ విమర్శించారు. శనివారం ఆయన మాట్లాడుతూ గ్రామీణ పేదలకు ఉపాధి కల్పిస్తూ రెండు పూటల భోజనం అందిస్తున్న ఈ చట్టాన్ని బలహీనపరిచే విధంగా చర్యలు తీసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రస్తుతం అమలు చేస్తున్న కేవైసీ విధానం వల్ల కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారని తెలిపారు. పని ప్రదేశాల్లో నెట్ సౌకర్యం సరిగా లేకపోవడం వల్ల ఫోటోలు అప్లోడ్ చేయలేక కూలీలు పనిదిన వేతనాలు కోల్పోతున్నారని అన్నారు. ఫోటో నమోదు కాకపోతే ఆ రోజు కూలి కూడా దక్కని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో వెంటనే ఫోటోలు తీసే విధానాన్ని రద్దు చేయాలని, కార్మికులకు ఇబ్బందులు కలిగిస్తున్న నిబంధనలను సవరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే కేంద్రం తీసుకొచ్చిన కొత్త విధానాలను పునర్విమర్శిం చాలని కోరారు.

# బోడుప్పల్--చిలుకానగర్ రోడ్డు కు మహర్దశ..

**● ప్రజలకు అందుబాటులోకి చిలుకానగర్ రోడ్డు కల్వర్ట్...**





**మేడిపల్లి ఏప్రిల్ 18(మన ప్రజావాణి)** బోడుప్పల్ సర్కిల్ సాయి భవాని నగర్ ప్రాంతంలో నిర్మించిన కొత్త కల్వర్ట్‌ను శనివారం బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ ,మేడ్చల్ జిల్లా బిబ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, మాజీ కార్పోరేటర్లు బోమ్మక్ కళ్యాణ్ కుమార్,భూక్య సుమన్ నాయక్,గుర్రాల రమా వెంకటేష్ యాదవ్, నాయకులు తోటకూర శ్రీశైలం యాదవ్ గార్లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అజయ్ యాదవ్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా బోడుప్పల్ నుండి చిలుకానగర్‌కు వెళ్లే ప్రధాన మార్గంలో ఉన్న పాత కల్వర్ట్ ఇరుకుగా ఉండటంతో తరచూ ప్రమాదాలు జరుగుతూ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో సమస్య అలాగే కొనసాగినా, స్థానికంగా పెరుగుతున్న సమస్యను గుర్తించిన మాజీ మేయర్ చొరవతో ఈ కల్వర్ట్ నిర్మాణం వేగంగా పూర్తై ప్రజలకు అందుబాటులోకి వచ్చింది.కొత్త కల్వర్ట్ నిర్మాణంతో రాకపోకలు సులభమయ్యాయి, ప్రమాదాల ప్రమాదం కూడా గణనీయంగా తగ్గింది.ఇప్పటికే ప్రధాన పనులు పూర్తవగా,మిగిలిన విద్యుత్ స్తంబాల ఏర్పాటు పనులు త్వరలోనే పూర్తయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఆ పనులు పూర్తయిన వెంటనే రోడ్డు పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులోకి రానుంది.పాలకవర్గం లేకున్నా ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి పని చేస్తానని,ప్రాంత అభివృద్ధి కోసం కట్టుబడి ఉంటానని తోటకూర అజయ్ యాదవ్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డివిజన్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను సందర్శించిన జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి ణతీ కోటిరత్నం



**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 18.** గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను . సందర్శించిన జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి Dr కోటి రత్నం మాట్లాడుతూ 14 సంవత్సరములు నిండిన వారు 15 సంవత్సరాల లోపు వారు బాలికలు హెచ్ పి వి వ్యాక్సిన్ తీసుకోవాలని కోరారు ఈ వ్యాక్సిన్ వలన గర్భాశయ క్యాన్సర్ రాకుండా కాపాడుతుందన్నారు ఈ వ్యాక్సిన్ వలన ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని తెలిపారు పుట్టిన ప్రతి బిడ్డకు వ్యాధి నిరోధక టీకాలు 100 శాతం అందించాలని ఆదేశించారు HPV వ్యాక్సిన్ సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గరిడేపల్లి యందుఉదయం 9. 30 నిమిషాలకు వ్యాక్సిన్ వేయించుకునేవారు వారి యొక్క పేరెంట్స్ ను తీసుకొని రావాలని కోరారు ఈ కార్యక్రమంలో డాక్టర్ నరేష్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ తీగల నరసింహా స్టాఫ్ నర్స్ యశోద ఎల్లి సురేష్ రేణుక తదితరులు పాల్గొన్నారుద

# డయాలసిస్ కేంద్రం ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

**● జమ్మికుంట సామాజిక ఆరోగ్య కేంద్రానికి డయాలసిస్ మంజూరు**







**జమ్మికుంట ఏప్రిల్ 18 (ప్రజావాణి):**తెలంగాణ రాష్ట్రంలో కిడ్నీ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కొత్తగా దయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేస్తుంది ఈ క్రమంలో జమ్మికుంట సామాజిక ఆరోగ్య కేంద్రానికి దయాలసిస్ మంజూరు అయినందుకు ఈరోజు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట రమణ డి సి హెచ్ కృష్ణ ప్రసాద్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ శ్రవణ్ కుమార్ తో కలిసి సామాజిక ఆరోగ్య కేంద్రం లో దయాలసిస్ కు అవసరమైన మౌలిక సదుపాయాలు పడకలుతగినంత స్థలంగదులు తాగునీటి సౌకర్యం పరిశీలించారు ఈ దయాలసిస్ కేంద్రం ఏర్పాటు వల్ల కిడ్నీ రోగులకు ఊరట దక్కడంతో పాటు సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా దగ్గరలోనే దయాలసిస్ చేయించుకోవచ్చు అని అలాగే పరిశీలన లో భాగంగా లేబర్ రూమునువార్డులను రికార్డులను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు ఇవ్వడం ప్రతి గర్భిణీకి మెరుగైన వైద్యం అందించాలని సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బంది సమయపాలన పాటించాలని విధుల్లో అలసత్వం ప్రదర్శించవద్దని సూచించారు ఈ కార్యక్రమం లో డి సి హెచ్ కృష్ణ ప్రసాద్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ శ్రవణ్ కుమార్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సదానందం డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## ఆందోల్ పెద్ద చెరువు ట్యాంక్ బండ్ పై 5 కోట్లతో తెలంగాణ టూరిజం రెస్టారెంట్ ఏర్పాటుకు శంకుస్థాపన చేసిన మంత్రి దామోదర్ రాజనర్సింహ.







**మన సమగ్ర ప్రజావాణి ఏప్రిల్ 18 సంగారెడ్డి జోగిపేట :**రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆందోల్ నియోజకవర్గ పర్యటన లో బాగంగా ఆందోల్ పెద్ద చెరువుపై తెలంగాణ టూరిజం ఆధ్వర్యంలో 5 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మిస్తున్న రెస్టారెంట్ ను శంకుస్థాపన చేశారు.

## తెలంగాణ ఉద్యమకారుల సదస్సుకు తరలి వెళ్తున్న చిలుకూరు మండల ఉద్యమకారులు



**చిలుకూరు ఏప్రిల్18(ప్రజావాణి):** తెలంగాణ ఉద్యమకారుల విస్తృత స్థాయి సమావేశం సదస్సుకు చిలుకూరు నుండి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చిలుకూరు మండల అధ్యక్షులు బెల్లంకొండ ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో మండల ఉద్యమకారులు హైదరాబాద్ బయలుదేరినారు.మండల ఉద్యమకారుల అధ్యక్షులు బెల్లంకొండ ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో లో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని,ఎన్నికల హామీల్లో భాగంగా ప్రతి ఉద్యమకారునికి 200 గజాల ఇంటి స్థలం,గుర్తింపు కార్డు,ఇందిరమ్మ ఇండ్లు,రాజీవ్ యువ వికాసం కార్యక్రమాలలో తగిన ప్రాధాన్యత ప్రభుత్వాన్ని కోరారు. ఎన్నికలో ఇచ్చిన హామీలను నెరవేర్చని పక్షంలో జూన్ 2 నుండి ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామన్నారు.

ఆదివారం, ఏప్రిల్ 19, 2026
మన సమగ్ర ప్రజావాణి తెలుగు డైలీ



# కితవారిగూడెం శివాలయంలో నవచండి హోమం.



**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 18:** కీతావారిగూడెం నందలి శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి వారి దేవాలయం నందు శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి వారి అమ్మవారి అనుగ్రహం కోరి, గ్రామం, రాష్ట్రం, దేశం సస్యశ్యామలంగా ఉండాలని, పాడిపంటలతో తులతూగాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని సంకల్పిస్తూ “”నవచండి””((9సార్లు చండీ సప్తశతి పారాయణం ఒకసారి హోమం)) హోమమును 18.4.2026 శనివారం రోజున నిర్వహించడం జరిగినది .మూడు రోజుల పాటు వేద పండితులచేత చండీ సప్తశతి పారాయణం నిర్వహించడం జరిగినది. ఉదయం స్వామి వారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమలో దేవాలయం కమిటీ సభ్యులు చుట్టు పక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలించి చండీ హోమం లో పాల్గొని స్వామివారి దర్శనం చేసుకోన్నారు.

## ఆందోల్ లో విద్యుత్ ఉపకేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ.







**మన సమగ్ర ప్రజావాణి ఏప్రిల్ 18 సంగారెడ్డి జోగిపేట:** రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆందోల్ నియోజకవర్గ పర్యటనలో 1 కోటి 80 లక్షల రూపాయలతో TGSPDCL (సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్) ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన 33/11 ఖుం విద్యుత్ ఉప కేంద్రాన్ని ప్రారంభించారు.

## ఆందోల్ - జోగిపేట లో 20 కోట్లతో ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి దామోదర్ రాజనర్సింహ.



**మన సమగ్ర ప్రజావాణి ఏప్రిల్ 18 సంగారెడ్డి జోగిపేట్** రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆందోల్ - జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో 20 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి, ఏఎంసీ చైర్మన్ రామ్ రెడ్డి, మార్కెడ్ డైరెక్టర్ జగన్మోహన్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ చిట్టిబాబు, కౌన్సిలర్ మద్రి అరుణ కుమారి, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవలకు గుర్తింపు మహిళా కానిస్టేబుల్ సౌజన్యకు పురస్కారం

- రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి సీపీ గౌస్ ఆలాం చేతుల మీదుగా ఆమెకు అవార్డు ప్రదానం




**జమ్మికుంట ఏప్రిల్ 18 (ప్రజావాణి):** ఇల్లందకుంట పోలీస్ స్టేషన్‌కు చెందిన మహిళా కానిస్టేబుల్ శనిగరం సౌజన్య తన విధుల్లో చూపిన క్రమశిక్షణ నిబద్ధతకు గాను ప్రత్యేక గుర్తింపు పొందారు కరీంనగర్ కమిషనరేట్ లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి సీపీ గౌస్ ఆలాం చేతుల మీదుగా ఆమెకు అవార్డు ప్రదానం చేశారు. సేవాభావంతో పాటు విధుల్లో ప్రతిభ కనబరిచినందుకే ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు అధికారు లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాధవి రూరల్ సీఐ లక్ష్మీనారాయణ ఎస్ఐ క్రాంతి కుమార్ తదితరులు సౌజన్యను అభినందిస్తూ ఆమెకు శుభాకాంక్షలు తెలిపారుతన పనిని గుర్తించి ఈ గౌరవానికి ఎంపిక చేసిన హుజురాబాద్ ఏసీపీ మాధవి జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మీనారాయణ ఇల్లందకుంట ఎస్ఐ క్రాంతి కుమార్‌లకు సౌజన్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## పోషకాహారం ద్వారా మాత్రమే ఆరోగ్యకరమైన సమాజం నిర్మితమవుతుంది - ఐసిడిఎస్ సూపర్వైజర్ వీణ



**ఏప్రిల్18 ప్రజావాణి** చింతలపాలెం చింతలపాలెం మండలంలోని తమ్మవరం గ్రామ అంగన్వాడి కేంద్రంలోని పోషణ పక్ష ఆచరణ ప్రణాళికల్లో భాగంగా శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ వీణా మాట్లాడుతూ తల్లి బిడ్డలు మధ్య అనుబంధాన్ని పెంపొందించడం పిల్లల భాష నైపుణ్యాలు మెరుగుపరచడం ఆటల ద్వారా అభ్యాస పద్ధతులు ప్రాముఖ్యతపై ఈ సందర్భంగా వివరించారు పిల్లలకు ఆహారం తినిపించే సమయంలో వారితో మాట్లాడటం ఇంట్లో లభ్యమయ్యే వస్తువులతో ఆడించడం ద్వారామానసిక అభివృద్ధి పెరుగుతుందని సూచించారు తొలి ఆరేళ్లలో పిల్లల మెదడు అభివృద్ధి సరైన ప్రేరణ ఆటలు సంభాషణ కీలకమని అన్నారు అలాగే బరువు తక్కువగా ఉండటం వలన కలిగే నష్టాలు జింక్ ఫుడ్ వినియోగం కారణంగా వచ్చే ఆరోగ్య సమస్యలు ప్లాస్టిక్ వాడకం దుష్ప్రభాలపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కర్ణం హనుమయ్య అంగన్వాడి టీచర్లు షేక్ మీరాభి మంగమ్మ నాగమ్మ ఆశ వర్కర్లు తేజస్విని మల్లేశ్వరి జ్యోతి యశోద తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం జిల్లా, వి.ఆర్. పురం మండలంలో “స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర” కార్యక్రమం














**ప్రజావాణి ప్రతినిధి విఆర్ పురం మండలం ఏప్రిల్. 18:** పోలవరం జిల్లా చింతూరు డివిజన్ విఆర్ పురం మండలం, ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే ‘»Swarna Andhra -- Swachha Andhra (SASA)” కార్యక్రమంలో భాగంగా, గౌరవ కలెక్టర్, పోలవరం వారి ఆదేశాల మేరకు, వి.ఆర్. పురం మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీ పి. ఇమ్మానుయేలు గారి అధ్యక్షతన వడ్డిగూడెం పంచాయతీ పరిధిలోని బి.సి. కాలనీ నందు కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ నెల థీమ్ “జలధార -- జల హారతి” కింద నిర్వహించిన ఈ కార్యక్రమంలో నీటి సంరక్షణ ఆవశ్యకత, భూగర్భ జలాల పెంపు మరియు నీటి వినియోగంలో ప్రజల భాగస్వామ్యం వంటి అంశాలపై గ్రామ ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గౌరవ జడ్పీటీసీ శ్రీ వాళ్ళ రంగారెడ్డి గారు మాట్లాడుతూ, “రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ‘జలధార – జల హారతి’ కార్యక్రమాన్ని ఛాంపాళా ప్రోగ్రాంలో భాగంగా నిర్వహించడం ఎంతో సంతోషదాయకం. ఇలాంటి కార్యక్రమాల ద్వారా నీటి విలువలను ప్రజలందరికీ తెలియజేస్తూ, వారిని మమేకం చేస్తూ ముందుకు సాగాలి” అని పిలుపునిచ్చారు.ద

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు మరియు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు

# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను పరిశీలించిన డి ఎల్ డి ఓ.



**తవణంపల్లి ఏప్రిల్ 17 ప్రజావాణి:** తవణంపల్లి మండల కేంద్రంలోని పుత్తూరు గ్రామపంచాయతీ పరిధిలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను శనివారం జిల్లా నుండి విచ్చేసిన డి.ఎల్.డి.వో ధనలక్ష్మి సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాల మేరకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా కాలువలో పూడిక తీయుట, చెరువులలో పూ డికతీయుట వంటి పనులను జలధార పథకం కింద సమ్మర్ధవంతంగా పూర్తి చేయాలని, పనుల నాణ్యతను మెరుగుపరచడం, నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడంపై ప్రత్యేక దృష్టి పెట్టి పూర్తిచేయాలని ఈ పనుల పైన జిల్లా నీటి యాజమాన్య సంస్థ మానిటరింగ్ అండ్ ఎవల్యూషన్, డి.ఎల్.డి.వో ధనలక్ష్మి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంబంధిత అధికారులు ఉపాధి హామీ పనులపై దృష్టి పెట్టి ఉపాధి కూలీలు వేసవిలో ఎండలు తీవ్రత ఉన్నందున వాటిని దృష్టిలో ఉంచుకొని ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు మరియు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందించాలని, అలాగే ఉదయం 6 గంటల నుండి 10 గంటల లోపు పనులు నిర్వహించుకోవాలని ప్రతిరోజు ముందుగానే ప్రణాళిక రూపొందించుకొని పనులు కొనసాగాలని తెలిపారు. మండలంలో అన్ని గ్రామ పంచాయతీలలో ఉపాధి హామీ పనులు చేపట్టేందుకు విస్తృత అవకాశాలు ఉన్నాయని, ప్రతి జాబ్ కార్డు ఉన్న కుటుంబానికి పని కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మండలాన్ని కరువు రహితంగా తీర్చిదిద్దే దిశగా చెరువులు కాల్వపూడిక తీత పనులు పూర్తి చేసి యాప్ లో ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో బాల, క్షేత్ర సహాయకులు సూపర్వైజర్ శ్రీనివాసులు, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ రమ్య, తదితరులు పాల్గొన్నారు.

# విద్యా సదస్సును విజయవంతం చేయండి

- మండల కేద్రములో కరపత్రాలు పోస్టర్లను ఆవిష్కరణ
- టి పి టిఎఫ్ అధ్యక్షులు కొండపాక తిరుపతి







**జమ్మికుంట ఏప్రిల్ 18( ప్రజావాణి):** టిపిటిఎఫ్ టి పి టి ఎఫ్ తెలంగాణ ప్రోగ్రెస్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రాష్ట్ర విద్యా సదస్సును విజయవంతం చేయాలని జమ్మికుంట టి పి టి ఎఫ్ అధ్యక్షులు తిరుపతి పిలుపునిచ్చారుఈ సందర్భంగా జమ్మికుంట మండల కేద్రములో కరపత్రాలు పోస్టర్లను విడుదల చేశారుఈ సదస్సు 2026 ఏప్రిల్ 30న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించబడనుందిఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యాభిమానులు పెద్ద సంఖ్య లో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు సమరశీల తత్వాన్ని చాటుకుందాం విద్యా సమానత్వం సాధిద్దాంఅనే నినాదం తో ఈ సదస్సుజరుగుతుందని తెలిపారు విద్యారంగ సమస్యలతో పాటు సామాజిక సమస్యల పరిష్కారం కోసం ఉపాధ్యాయులు నిరంతరం పోరాటాలు చేస్తున్నారని పేర్కొన్నారుప్రతి ఒక్కరికీ నాణ్యమైన ఉచిత సమాన విద్య అందించడం ప్రభుత్వ బాధ్యత అనికామన్ స్కూల్ విధానం అమలు చేయాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. విద్యా హక్కుల సాధన కోసం సమగ్ర ఉద్యమాన్ని నిర్మించడమే టిపిటిఎఫ్ లక్ష్యమని తెలిపారుఈ రాష్ట్ర విద్యా సదస్సుకు డాక్టర్ కె. నవీన్ నికోల ఐఏఎస్ హాజరుకానున్నారు ప్రొఫెసర్ కోదండరాం పాల్గొననున్నారు జాతీయ విద్యా విధానం సామాజిక న్యాయం పై ప్రొఫెసర్ హరగోపాల్ తెలంగాణలో విద్యా అసమానతలపై ప్రొఫెసర్ కాసిం అంతర్జాతీయ రాజకీయాలపై శ్రీనివాస్ తదితరులు ప్రసంగించనున్నారుఈ పోస్టర్ విడుదల కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొండపాక తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు మద్రి అవినాష్ జమ్మికుంట మండల జనరల్ సెక్రటరీ పాక కుమారస్వామి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరలు పాల్గొన్నారు

# రానున్న స్థానిక సంస్థలు ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా సమష్టి కృషి చేయాలి..

- సర్పంచలు ,ఎంపీటీసీలు గెలుపే కోసం నిత్యం కృషి జరగాలి
- తెలుగు దేశము పార్టీ సమన్వయ కర్త యార్లగడ్డ వెంకన్న







**పలాస ప్రజావాణి ప్రతినిధి :** రాష్ట్రములో త్వరలో జరగనున్న స్థానిక సంస్థలు ఎన్నికలు సంధించి పలాస నియోజకవర్గం వర్గంలో ముందస్తు సమావేశాలు ఏర్పాటు చేస్తున్న తెలుగు దేశము పార్టీ సమన్వయ కర్త యార్లగడ్డ వెంకన్న చౌదరి ఆధ్వర్యములో సమావేశాలు నిర్వహించారు. ఇందులో భాగంగా శనివారం నియోజకవర్గం పలాస మండలం లోని రెంటికోట, అట్టుకోట, లొద్దభద్ర, కేదారిపురం గ్రామాలలో ముఖ్య నాయకులు కార్యకర్తలతో సమావేశం ఘనంగా నిర్వహించినారు. ఈ సమావేశానికి పార్టీ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు భారీగా హాజరయ్యారు. సమావేశంలో రానున్న ఎన్నికల్లో పార్టీ విజయాన్ని సాధించడానికి తీసుకోవాల్సిన వ్యూహాలపై సమగ్రంగా చర్చ జరిగింది. గ్రామ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు పార్టీ బలోపేతానికి చర్యలు చేపట్టాలని నాయకులు పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త ప్రజలతో సన్నిహితంగా ఉండి ప్రభుత్వ పథకాలు, పార్టీ విధానాలను ప్రజలకు చేరవేయాలని సూచించారు. అభ్యర్థుల ఎంపికలో పారదర్శకత పాటిస్తూ, ప్రజలకు సేవ చేయగల నాయకులను ముందుకు తేవాలని నిర్ణయించారు. అలాగే ఎన్నికల సమయంలో క్రమశిక్షణతో పనిచేస్తూ పార్టీ ప్రతిష్టను నిలబెట్టాలని సూచించారు. ఈ సందర్భంగా వెంకన్న చౌదరి గారు మాట్లాడుతూ, ప్రజల మద్దతుతో రానున్న స్థానిక ఎన్నికల్లో ఘన విజయం సాధిస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు.

ఈ సమావేశంలో పలాస మండల అధ్యక్ష కార్యదర్శులు, క్లస్టర్ కన్వీనర్ కో కన్వీనర్లు యూనిట్ కన్వీనర్ కో కన్వీనర్లు, స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మన సమగ్ర
ప్రజావాణి
తెలుగు డైలీ
ఆదివారం,
ఏప్రిల్ 19, 2026



# జె.వి కాలనీలో 200 కోట్ల విలువైన పార్కు స్థలాలను కాపాడాలి : బి.ఆర్.ఎస్ నాయకుడు ఎస్.విజయ్‌కుమార్ రెడ్డి







**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 18(మన సమగ్ర ప్రజావాణి):**-శ్రీరామ్ నగర్ డివిజన్ బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు ఎస్.విజయ్‌కుమార్ రెడ్డి నేతృత్వంలో ఈరోజు గచ్చిబౌలిలోని జీఎ కాలనీ పార్కు స్థలాల పరిరక్షణకై అధికారులకు విన్నవించడం జరిగింది. సుమారు 200 కోట్లకు పైగా విలువైన ఈ పార్కు స్థలాలు,జీహెచ్ఎంసీ అధికారుల వైఫల్యం వల్ల ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళు_న్నాయని,అక్రమ కట్టడాలకు గురవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా విజయ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ,ప్రజల అవసరాల కోసం కేటాయించిన బహిరంగ స్థలాలను కొందరు స్వార్థపరులు కబ్జా చేస్తున్నా అధికారులు మౌనంగా ఉండటం సరికాదన్నారు.వెంటనే స్పందించి అక్రమ కట్టడాలను తొలగించి,ఈ స్థలాలను స్థానిక ప్రజలకు "గ్రీన్ లంగ్ స్పేస్" లాగా ఆహ్లాదాన్నిచ్చే పార్కులుగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ నాయకులు రవికిరణ్,రంజిత్ సాగర్,స్థానిక నాయకులు రాజు గుప్తా,బాల గౌడ్,సంజీవరెడ్డి,గౌతమ్ ముదిరాజ్,జైపాల్ రెడ్డి,జయరామ్ మరియు ఇతర కాలనీ వాసులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.ప్రధాన డిమాండ్లు: 1.ఆక్రమణకు గురైన రూ.200 కోట్ల విలువైన పార్కు భూములను వెంటనే స్వాధీనం చేసుకోవాలి. 2.అక్రమ కట్టడాలను తక్షణమే కూల్చివేయాలి. 3.నిర్లక్ష్యం వహించిన జీహెచ్ఎంసీ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలి. 4.ఈ స్థలాలను పచ్చదనంతో నిండిన పార్కులుగా తీర్చిదిద్దాలి.ప్రభుత్వం మరియు ఉన్నతాధికారులు స్పందించని పక్షంలో కాలనీ ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని విజయ్‌కుమార్ రెడ్డి హెచ్చరించారు.

# శ్రీ శ్రీ శ్రీ నల్లపోచమ్మ అమ్మవారి ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న భూక్య సుమన్.





**మేడిపల్లి ఏప్రిల్ 18( మన ప్రజావాణి)**బోడుప్పల్ సర్కిల్ లోని ఈస్ట్ బాలాజీహిల్స్ ఫేస్-1 కాలనీ శ్రీ శ్రీ శ్రీ నల్లపోచమ్మ అమ్మవారి ఆలయ వార్షికోత్సవంను ఆలయకమిటీ సభ్యులు, అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐబిఎస్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ కార్పొరేటర్ భూక్య సుమన్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు,ఈ కార్యక్రమంలో గుడి కమిటీ సభ్యులు సురేష్,గిరి,కాలనీ అధ్యక్షుడు రవీందర్, పరశురాములు,సునీల్, పాండు,కాలని అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు,భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఒక పూట పనులు చేయించాలని ఎంపీడీవో కు వినతి పత్రం ఇచ్చిన గ్రామ పంచాయతీ సిబ్బంది



**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 18** గరిడేపల్లి మండలంలోని గ్రామపంచాయతీ సిబ్బంది (ఎజూ్ష )ఎండలు 45 డిగ్రీల నుండి 50 డిగ్రీల వరకు ఉండటం వలన గ్రామపంచాయతీ సిబ్బంది ఆరోగ్య పరిస్థితులు దెబ్బ తినే విధంగా ఉన్నాయని సిఐటియు. జిల్లా నాయకులు షేక్ యాకూబ్ అన్నారు అధిక ఎండ లను దృష్టిలో ఉంచుకొని ఒక పూట పనులు చేయించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆర్ సరోజ ను కోరినారు ఎండలు ఎక్కువగా ఉండటం మూలాన విరోచనాలు వాంతులు అయ్యే అవకాశాలు ఉన్నాయని వీటిని దృష్టిలో పెట్టుకొని గ్రామపంచాయతీ సిబ్బంది (mpw) ఒక పూట పనులు చేయించాలని అలాగే పెండింగ్ లో ఉన్న గ్రామపంచాయతీ సిబ్బంది వేతనాలు వెంటనే చెల్లించాలని కోరినారు ఇక ఆరు ఏడు గ్రామపంచాయతీలో నాలుగు ఐదు నెలల వేతనాలు పెండింగ్లో ఉన్నాయని వెంటనే ఆ గ్రామపంచాయతీ లకు సంబంధించిన గ్రామపంచాయతీ సిబ్బంది వేతనాలు ఇవ్వాలని ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు కొండ సైదులు బొంత వెంకట్ రెడ్డి ధరావత్ సత్య సూది రెడ్డి నర్సిరెడ్డి కొత్త నరేష్ మేకపోతుల సైదులు తదితరులు పాల్గొన్నారు

# నూతన తహసీల్దార్ ను కలిసిన కాంగ్రెస్ నేతలు..

- భూ సమస్యలపై ప్రత్యేక దృష్టి
- ప్రజా సమస్యల పరిష్కారంలో



**మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి ఏప్రిల్ 18:** పెద్ద కోడాప్ గాల్ మండలం శుక్రవారం నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన రాజశేఖర్ ను మండల కాంగ్రెస్ పార్టీ నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, మండల అభివృద్ధి మరియు ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకుగా పనిచేయాలని కోరారు. మండలంలోని భూసంబంధిత సమస్యలు, ఆదాయ శాఖ సేవలు ప్రజలకు సులభంగా అందేలా చర్యలు తీసుకోవాలని నేత విజ్ఞప్తి చేశారు. దీనికి స్పందించిన తహసీల్దార్ రాజశేఖర్ ప్రభుత్వ విధానాల ప్రకారం పారదర్శకంగా సేవలు అందిస్తూ, ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి, మల్లప్ప పటేల్, మోగుల గౌడ్, హైమద్, బన్సీలాల్, ఉప సర్పంచ్ నాగరాజ్, సుధాకర్, గోవింద్ సింగ్, రాములు, వీర్ సింగ్,జాఫర్ కార్యకర్తలు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు....

# త్రాగునీటి సమస్యను పరిష్కరించండి

- యువజన సంఘం పట్టణ అధ్యక్షులు, దైద.శ్రీనివాస్



**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం ఏప్రిల్ 18:**మిర్యాలగూడ గాంధీనగర్ 34,35 వ వార్డు ప్రజలకు మిషన్ భగీరథ నీటి సరఫరా ద్వారా వస్తున్న, మంచినీరు దుర్వాసనతో, పచ్చని రంగుతో వస్తున్నదని, పేద, మధ్యతరగతి ప్రజలమైన మాకు, ఈ నీటిని త్రాగునీటిగా వాడుతున్న కారణంగా, ఇటువంటి నీరు త్రాగడం వలన అనేక ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉన్నందున, ప్రజారోగ్య దృష్ట్యా తక్షణమే ఇట్టి విషయమై తగు విచారణ జరిపి, ఫిల్టర్ చేయబడిన నీరు ప్రజలకు అందేలా, తగు చర్యలు తీసుకోవాలని గౌరవనీయులైన మున్సిపల్ కమిషనర్ కి, వారు అందుబాటులో లేనందున మున్సిపల్ D.E కి విజ్ఞాపన పత్రం అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా, అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు, దైద.శ్రీనివాస్ మాట్లాడుతూ "త్రాగునీరుకి ఉపయోగించే మిషన్ భగీరథ నీరు, కలుషితంగా రావడం అనేది ప్రజల ఆరోగ్యాలకు మంచిది కానందున, మున్సిపల్ కమిషనర్ ని ఫిల్టర్ అయిన నీటిని అందజేయవలసిందిగా, " కోరుతూ ఈరోజు విజ్ఞాపన పత్రం అందజేయడం జరిగినది. దీనిపై D.E స్పందించి "తక్షణమే ఈ సమస్యను పరిష్కరిస్తామని... హామీ ఇవ్వడం జరిగినది." ఇట్టి కార్యక్రమంలో ఉబ్బపల్లి శంకర్, దైద సాయినాథ్, కలకొండ చంద్రమౌళి, దైద శ్రీకాంత్, చిలుముల వెంకటేష్, ఎల్లురి అఖిల్, దైద పవన్ తదితరులు పాల్గొన్నారు....

# మహిళా హక్కుల బిల్లుపై కాంగ్రెస్, ఇండియా కూటమి వైఖరిని ఖండించిన బీజేపీ



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఏప్రిల్ 18:**మహిళా శక్తి వందన అధినియం బిల్లుపై కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి వైఖరిని బీజేపీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం తీవ్రంగా ఖండించారు. మహిళా సాధికారతపై వేదికలపై మాట్లాడే ప్రతిపక్షాలు, పార్లమెంట్‌లో మాత్రం మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లుకు అడ్డంకులు సృష్టించడం విచారకరమని అన్నారు.దేశ జనాభాలో సగభాగమైన మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని పేర్కొన్నారు. అయితే, ఈ బిల్లుపై రాజకీయ లబ్ధి కోసం ప్రతిపక్షాలు అనవసర అడ్డంకులు సృష్టించడం మహిళా హక్కులకు విఘాతం కలిగించడమేనని విమర్శించారు.పార్లమెంట్‌లో ప్రధాని నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షా ప్రతిపక్షాల ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలు ఇచ్చినా, కాంగ్రెస్ మరియు ఇండియా కూటమి తమ వైఖరి మార్చుకోలేదని అన్నారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేయడంలో కాంగ్రెస్ చిత్తశుద్ధి చూపలేదని ఆరోపించారు.మోదీ ప్రభుత్వం మహిళా సాధికారతకు కట్టుబడి ముందడుగులు వేస్తుంటే, ప్రతిపక్షాలు అడ్డంకులు సృష్టించడం వారి ద్వంద్వ వైఖరికి నిదర్శనమని పేర్కొన్నారు. మహిళల అభివృద్ధికంటే రాజకీయ ప్రయోజనాలకే కాంగ్రెస్, ఇండియా కూటమి ప్రాధాన్యత ఇస్తున్నాయని విమర్శించారు.మహిళా శక్తిని అడ్డుకునే ప్రయత్నాలు చేసే ప్రతిపక్షాలకు రానున్న ఎన్నికల్లో దేశ మహిళలు తగిన గుణపాఠం చెబుతారని పల్లె సదానందం హెచ్చరించారు

# ప్రతి గ్రామంలో పెద్దమ్మ ఆలయాన్ని నిర్మించుకోవాలి

- ఆలయాల నిర్మాణానికి ప్రభుత్వం ప్రత్యేక నిధి కేటాయించాలి
- మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్





**చెన్నారావుపేట ఏప్రిల్ 18 (ప్రజావాణి)** :ముదిరాజ్ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా ప్రతి గ్రామంలో కులదైవమైన పెద్దమ్మ తల్లి ఆలయాన్ని నిర్మించుకోవాలని ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. శనివారం చెన్నారావుపేట మండలం పాపయ్యపేట, జల్లి, లింగగిరి గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో మాట్లాడుతూ... కీలక వ్యాఖ్యలు చేశారు ముదిరాజ్ కులస్థులు తమ ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి గుడులను నిర్మించుకునేందుకు ప్రభుత్వం ప్రత్యేక నిధిని కేటాయించాలని డిమాండ్ చేశారు.ముదిరాజులు అందరూ ఐక్యంగా ఉండి తమ హక్కుల సాధన కోసం పోరాడాలని, భవిష్యత్తు తరాలకు మన సంస్కృతిని అందించే బాధ్యత మనపైనే ఉందని గుర్తుచేశారు.ముదిరాజ్ యువత చదువులో రాణించాలని, ఉన్నత విద్యావంతులైనప్పుడే సమాజంలో తగిన గుర్తింపు, గౌరవం లభిస్తాయని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు ఉప్పరి చిన్న స్వామి, సొసైటీ అధ్యక్షుడు హంస చంద్రయ్య, మాజీ అధ్యక్షుడు ఉప్పరి కొమురయ్య, ఆలయ చైర్మన్ ఉప్పరి వీరస్వామి, జల్లి సర్పంచ్ యాట సుధాకర్ ముదిరాజ్, లింగగిరి సర్పంచ్ మేడబోయిన రజిత కుమార్ ముదిరాజ్,అన్నెబోయిన అనిల్, ఉప్పరి నరసింహ స్వామి, హంస వినోద్, చందు, సునీల్, వెంకన్న, ద్యాగల అశోక్, ఎదురబోయిన ఉప్పలయ్య, దాసరి అశోక్, మేడబోయిన చిన్న కేశవులు, పాడెం రామచందర్, తాడేం ప్రభాకర్, సాదబోయిన అశోక్, సాధబోయిన రాజు, కుక్కల నరసింహస్వామి, కుక్కల రామచందర్, కరకాల అఖిల్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# నెంబర్ వన్ స్కామ్ చీటర్ చెవుల రామచందర్

- డివైన్ ఇన్రా్ఫ (పుడమి)పేరుతో ప్రజలను మోసం చేసి 200 కోట్ల రూపాయలకు పడగలెత్తిన రామచందర్



**మన సమగ్ర ప్రజా వాణి ఏప్రిల్ 18 సంగారెడ్డి జిల్లా** సంగారెడ్డి జిల్లా రేగోడ్ మండల్ పోచారం అనే గ్రామంలో చెవుల రామచందర్ తండ్రి అమృతయ్య అనే వ్యక్తి డివైన్ ఇన్రా్ఫ (పుడమి) వెంచర్ పెట్టి అందులో ఇన్వెస్టర్స్ ని సుమారు 2500 మంది జమ చేసి వాళ్ల దగ్గర నుంచి డబ్బులు వసూలు చేశాడు. ఒక లక్ష ఇన్వెస్ట్ చేస్తే 2 లక్షలు వస్తాయని 5 లక్షలు ఇన్వెస్ట్ చేస్తే 10 లక్షలు వస్తాయని నమ్మించి సుమారు 2500 మంది దగ్గర 200 కోట్లు వసూలు చేసి పరారీలో ఉన్నాడు. ఈ డబ్బులు తమ కుటుంబ సభ్యుల పేర్ల మీద మరియు బినామీ పేర్ల మీద రిజిస్ట్రేషన్ చేయించి నెలకో ఇల్లు మారుస్తూ రోజుకు కారు మారుస్తూ ఒంటిడనిండా బంగారం వేసుకొని జల్సాలు చేస్తూ ఎవరికీ దొరకకుండా తిరుగుతున్నాడు. నల్లవాగు గ్రామం తనతోపాటు చదువుకున్న క్లాస్మేట్స్ సీనియర్ మరియు జూనియర్ స్నేహితులను కూడా నమ్మించి డబ్బులు వసూలు చేసాడు.తనకు అనుకూలంగా ఉన్నటువంటి గ్రామస్తులతో కలిసి అప్పు కావాల్సిన వాళ్లకు మిత్తి రూపంలో డబ్బులు ఇస్తున్నాడని తెలుస్తుంది. అని గ్రామస్తులు అనడం గమనార్హం కొంతమంది గ్రామస్తులు అతనికి సహాయం చేస్తున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. అలాగే ఈ డబ్బులతో కొత్త కార్లు జెసిబిలు టిప్పర్లు కొంటున్నాడని వార్తలు వినిపి స్తున్నాయి.

# మహిళల ఓటు హక్కుపై కేంద్రం కుట్ర.. భూక్య గోపాల్ నాయక్ ధ్వజం



**చెన్నారావుపేట ఏప్రిల్ 18 (ప్రజావాణి)** :కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మహిళల ఓటు హక్కుకు భంగం కలిగిస్తూ, వారి హక్కులను కాలరాస్తోందని కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య గోపాల్ నాయక్ తీవ్రంగా విమర్శించారు. శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, కేంద్ర ప్రభుత్వ తీరుపై నిప్పులు చెరిగారు.దక్షిణాది రాష్ట్రాల్లో 40 ఏళ్ల లోపు వయస్సున్న కోడళ్ల ఓటు హక్కును తొలగించాలని కేంద్రం ఎన్నికల సంఘానికి ఆదేశాలు జారీ చేసిందని, ఇది మహిళా లోకాన్ని అవమానించడమేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.శాశ్వతంగా అధికారంలో ఉండాలనే కుట్రతోనే మహిళా బిల్లు ముసుగులో డిలిమిటేషన్ అంశాన్ని కేంద్రం ముందుకు తెచ్చిందని, అయితే పార్లమెంటులో ఆ బిల్లు వీగిపోవడం ప్రజాస్వామ్య విజయమని ఆయన అభివర్ణించారు.దేశంలో మహిళలకు ఓటు హక్కు కల్పించిన ఘనత ఇందిరాగాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని గుర్తు చేశారు. రాష్ట్రపతి, గవర్నర్, ముఖ్యమంత్రి వంటి ఉన్నత పదవుల్లో మహిళలకు అవకాశం కల్పించింది కాంగ్రెస్ పార్టీయేనని స్పష్టం చేశారు.బిజెపి ప్రభుత్వం డిలిమిటేషన్ సాకుతో మహిళలకు రిజర్వేషన్లు కల్పించడంలో పూర్తిగా విఫలమైంది. మహిళా అభివృద్ధి కేవలం కాంగ్రెస్‌తోనే సాధ్యమని అన్నారు.నేటి బిజెపి పాలనలో మహిళలను కించపరుస్తూ, వారిని అవమానాలకు గురి చేస్తున్నారని గోపాల్ నాయక్ మండిపడ్డారు. ఇప్పటికైనా చట్టవిరుద్ధ చర్యలు మానుకోవాలని, లేనిపక్షంలో రాబోయే ఎంపీ ఎన్నికల్లో ప్రజలు బిజెపికి తగిన బుద్ధి చెప్తారని ఆయన హెచ్చరించారు. వరంగల్ జిల్లా కాంగ్రెస్ పక్షాన కేంద్ర ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# బెజ్జంకి మండలంలోని ఆయా గ్రామాల్లో పర్యటించిన

- ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ





**బెజ్జంకి, ఏప్రిల్ 18(ప్రజావాణి):** సిద్ధిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని వడ్లూరు గ్రామంలో మొక్కల కొనుగోలు కేంద్రాన్ని ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు. అనంతరం బేగంపేట గ్రామంలో అంగన్వాడీ టీచర్లకు కొత్త మొబైల్ ఫోన్ లను పంపిణి చేశారు.బెజ్జంకి గ్రామంలో యాసంగి వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో మీయొక్క ధాన్యాన్ని పోసుకొని ప్రభుత్వ మద్దతు ధర పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రత్నాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చిలువేరి శ్రీనివాస్ రెడ్డి, లింగాల శ్రీనివాస్, అక్కర వేణి పోచయ్య, రైతులు,హామీలు తదితరులు పాల్గొన్నారు.

# గుండారం గ్రామంలో 7వ వార్డులో విద్యుత్ సమస్యలకు పరిష్కారం



**బెజ్జంకి, ఏప్రిల్ 18(ప్రజావాణి):**సిద్ధిపేట జిల్లా బెజ్జంకి మండల పరిధిలోని గుండారం గ్రామంలో 7వ వార్డులో గత కొంతకాలంగా విద్యుత్ స్తంభాల లేమి కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. శిథిలావస్థకు చేరిన పాత స్తంభాల స్థానంలో అధికారులు ఈరోజు నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశారు.విద్యుత్ లైన్ల పునరుద్ధరణతో లో-వోల్టేజ్ సమస్యలు తొలగిపోతాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. తమ సమస్యను త్వరగా పరిష్కరించినందుకు గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట విద్యుత్ అధికారి, 7వ వార్డు సభ్యులు ఎలుక శ్రీశైలం, గ్రామ సర్పంచ్ తాళ్లపల్లి భీమయ్య గౌడ్, 9వ వార్డు సభ్యులు బొప్పన శీను, అలాగే స్థానికులు గుర్రాల శ్రీనివాస్, పుల్లయ్య భాను ప్రకాష్, కందిపోచయ్య తదితరులు పాల్గొన్నారు.

# మంత్రిని కలిసిన అందోల్ మండల్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్

- ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ భవన నిర్మాణం కొరకు ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని కోరుతూ



**మన సమగ్ర ప్రజావాణి ఏప్రిల్ 18 :** సంగారెడ్డి జిల్లా ఆందోల్ సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండల్ జోగిపేట పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు విచ్చేసినటువంటి మంత్రి దామోదర్ రాజనర్సింహను ఆందోల్ మండల్ ఫోటోగ్రాఫర్ల అసోసియేషన్ సంఘ సభ్యులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. తమకంటూ ఫోటోగ్రాఫర్ల సంఘ భవనం లేదని లిఖితపూర్వకంగా రాసి ఇవ్వడం జరిగింది. అలాగే ఫోటోగ్రాఫర్ల ఐడి కార్డులను కూడా మంత్రిగారి చేతుల మీదుగా ఓపెన్ చేసి ప్రతి ఫోటోగ్రాఫర్ మెడలో వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అందోల్ మండల్ ఫోటోగ్రాఫర్ల అసోసియేషన్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# కో ఆప్షన్ పదవి ఎవరికి దక్కుతుంది

- ఎమ్మెల్యే ఎలక్షన్స్ కి పార్టీ కోసం కష్టపడ్డ వారికా
- కాంగ్రెస్ పార్టీ విజయం సాధించినాక పార్టీలకు వచ్చిన అభ్యర్థులక ?



**సంగారెడ్డి ఆందోల్ మన సమగ్ర ప్రజావాణి ఏప్రిల్ 18** :ఆందోల్-జోగిపేట మున్సిపల్ కో-ఆప్షన్ ఎన్నికలపై ఉత్కంఠ నెలకొంది. కో-ఆప్షన్ సభ్యుల నియామకానికి సంబంధించి స్థానిక రాజకీయ వర్గాల్లో ఆసక్తి రోజురోజుకు పెరుగుతోంది. వివిధ పార్టీలు మరియు స్వతంత్ర అభ్యర్థులు ఈ పదవుల కోసం పోటీ పడేందుకు సిద్ధమవుతున్నారు.ఈ ఎన్నికల్లో స్థానిక సమస్యలు ప్రధాన చర్చనీయాంశంగా మారాయి. పట్టణ అభివృద్ధి, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల వంటి అంశాలపై అభ్యర్థులు తమ ప్రణాళికలను ప్రజల ముందు ఉంచుతున్నారు. ప్రజల మద్దతు పొందేందుకు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు కో-ఆప్షన్ సభ్యుల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరగాలని ప్రజలు ఆశిస్తున్నారు. అన్ని వర్గాలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించే విధంగా నిర్ణయాలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.మొత్తంగా, మున్సిపల్ కో-ఆప్షన్ ఎన్నికలు పట్టణ రాజకీయాల్లో కీలక ఘట్టంగా మారి, ఫలితాలపై అందరిలో ఆసక్తి నెలకొంది.

# ముదిగొండ మండల ఉప సర్పంచుల కమిటీ ఎన్నిక

- అధ్యక్షుడుగా రాయల శ్రీనివాసరావు, కార్యదర్శిగా కొత్తపల్లి పద్మ ఏకగ్రీవం



**ముదిగొండ ఏప్రిల్ 18 ప్రజావాణి:**మండల కేంద్రమైన ముదిగొండ మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఉప సర్పంచ్ల సమావేశం ఏర్పాటు చేసుకోగా, ఈ సమావేశంలో మండలంలో గల 25 గ్రామ పంచాయతీల ఉపసర్పంచులు పాల్గొని నూతన ఉపసర్పంచుల కమిటీను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడుగా రాయల శ్రీనివాసరావు, కార్యదర్శి కొత్తపల్లి పద్మను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు అధ్యక్ష , కార్యదర్శులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో ఆయా గ్రామాల ఉపసర్పంచ్లు పాల్గొని ఈ సమావేశాన్ని, కమిటీ నిర్మాణాన్ని విజయవంతం చేశారు.

# భక్త మార్కండేయ స్వామి ప్రథమ వార్షికోత్సవ ఉత్సవాలకు ఆలయం ముస్తాబు

- ఈనెల 20 నుంచి మూడు రోజులపాటు ఉత్సవాలు.
- అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన ఆలయ కమిటీ నిర్వాహకులు.





**రాయపోల్ ఎప్రిల్ 18.( ప్రజావాణి)**సిద్ధిపేట జిల్లా రాయపోల్ మండల కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో గత సంవత్సరం నూతనంగా నిర్మించిన శ్రీ భక్త మార్కండేయ స్వామి ప్రథమ వార్షికోత్సవాలకు ఆలయం ముస్తాబయింది. ఈనెల 20 నుంచి మూడు రోజులపాటు ప్రథమ వార్షికోత్సవాలు నిర్వహించేందుకు ఆలయ కమిటీ నిర్వాకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. గ్రామ పద్మశాలి సంఘం సభ్యులు ఎంతో కష్టపడి గ్రామంలోని దేవుని చెరువు సమీపంలో భక్త మార్కండేయ ఆలయాన్ని నిర్మించారు. వార్షికోత్సవ సందర్భంగా ఆలయాన్ని అందంగా రంగురంగులతో అలంకరించారు. విద్యుత్ దీపాలతో ఆలయం ద్వేదీప్యమానంతో అందంగా అలంకరించారు. రాయపోల్ మండల కేంద్రంలో మార్కండేయ దేవాలయం నిర్మాణం కోసం దాతలు. గ్రామ పద్మశాలి సంఘం సభ్యులు ఎట్టకేలకు మార్కండేయుడు ఆలయాన్ని నిర్మించారు. మూడు రోజులపాటు జరిగే ఉత్సవాలు సందర్భంగా మండల కేంద్రంలో పండుగ వాతావరణం నెలకొననుంది. ఉత్సవాల్లో భాగంగా 20 సోమవారం గణపతి పూజ. దీపారాధన తో పాటు తదితర పూజా కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. 21న మార్కండేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఉంటాయని. 22న మార్కండేయ స్వామి ఆలయంలో భక్తులు దర్శించుకోని మొక్కులు చెల్లించుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు అదేరోజు ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం ఉంటుందని ఆలయ కమిటీ నిర్వాహకులు పేర్కొన్నారు. కాగా మండల కేంద్రంలో పెద్ద సంవత్సరం నూతనంగా నిర్మించిన భక్త మార్కండేయ స్వామి ఆలయాన్ని నిర్మించి సంవత్సరం సంవత్సరం అవుతున్న సందర్భంగా గ్రామ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి భక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని పురోహితులు వెంకటేశ్వర శర్మ పేర్కొన్నారు.

# పలాస సెగ్మెంట్ లో పేదల బియ్యము పక్కదారి పట్టడం జరుగుతుంది

- గ్రామాల్లో దళారులు సహకారము తో రేషన్ బియ్యం నల్ల బజారులో కి
- రైస్ మిల్లులపై కానరాని పర్యవేక్షణ













**పలాస ప్రజావాణి ప్రతినిధి :**శ్రీకాకుళం జిల్లాలో నీ మరో డివిజన్ కేంద్ర అయిన పలాస లో రేషన్ బియ్యము పక్కదారి పట్టడం జరుగుతుంది.నిరుపేద కుటుంబాలకు ఆకలికి అలమటించకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా పంపిణీ సన్న బియ్యం అందిస్తున్నాయి. అయితే ఈ బియ్యం కూడా పక్కదారి పడుతున్నాయి. ప్రతి నెలా 15 నుంచి 25వ తేదీ వరకు బియ్యాన్ని రైస్ మిల్లులకు కొందు డీలర్లు, అలాగే కొందరు బియ్యం వ్యాపారులు లబ్ధిదారుల వద్ద కొనుగోలు చేసి అక్రమార్జనకు పాల్పడుతున్నారు. అధికారులకు తెలిసినా పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తనిఖీలు లేకపోవడంతో అక్రమాలు ఎక్కువవుతు న్నాయి కొందరు రైస్ మిల్లర్ల యజమానులే కొందరు డీలర్లను అక్రమాలకు పాల్పడేలా ప్రోత్సహిస్తున్నారు. ఇలాంటి పరిస్థితి కరీంనగర్ శివారు ప్రాంతాల్లో ఎక్కువగా ఉంది. అయితే అక్రమంగా తరలించిన రేషన్‌బియ్యాన్ని ఎవరూ గుర్తించకుండా ముందుగానే మిల్లుల యజ మానులకు దళారులు చరవాణి ద్వారా సమాచారం ఇస్తారు. ఆటో, ఇతర వాహనాల్లో రేసన్‌బియ్యాన్ని గుర్తించకుండా ఇతర బ్యాగుల్లోకి మార్చి మిల్లులకు వెళ్లగానే అక్కడా ఎవ్వరూ గుర్తించకుండా బియ్యాన్ని ఆడించి సంచుల్లో మార్చి నిల్వ చేస్తున్నారు. ప్రజా పంపిణీ బియ్యం అక్రమంగా తరలుతున్నా పౌరసరఫరాల, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల తనిఖీలు కనిపించడం లేదు. పంపిణీ చేసిన బియ్యాన్ని కొందరు డీలర్లు కిలోకు రూ.12 నుంచి 15వకు కార్డు దారుల వద్ద కొనుగోలు చేస్తున్నారు. అంతే కాకుండా రోజూ ఉదయం బైక్‌లపై వచ్చే వారు 18 రూపా యలకు కొనుగోలు చేస్తున్నారు. చాలా మంది లబ్ధిదారులు సన్న బియ్యం తీసుకోవడమే కానీ వాటిని ఉపయోగించుకోవడం లేదు. ఆ బియ్యాన్ని దళారులకు, డీలర్లకు అప్పజెప్పుతున్నారు. ఈ బియ్యం గుట్టు చప్పుడు కాకుండా రైస్ మిల్లులకు తరలిస్తున్నట్లు సమాచారం. పలాస నుంచి ఇతర రాష్ట్రాలకు భారీగా రేషన్ బియ్యం ఎగుమతి జరుగుతున్నాయి. దీనిపై సంబంధిత అధికారులు జోక్యం చేసుకొని చర్యలు తీసుకోవాలని ఇక్కడ ప్రజలు కోరుతున్నారు.

# బినవేన ఐలయ్య ఉద్యోగ విరమణ కార్యక్రమానికి హాజరై

- మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్





**జమ్మికుంట ఏప్రిల్ 18 (ప్రజావాణి):**జమ్మికుంట పట్టణ పరిధిలోని జిల్లా పరిషత్ పాఠశాల బాలికలు లో బినవేన ఐలయ్య స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ ఉద్యోగ విరమణ పొందుతున్న సందర్భంగా అట్టి కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూబినవేన ఐలయ్య ఉద్యోగ విరమణ పొందుతున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ ఐలయ్య ఉద్యోగ సమయంలో అనేక చోట్ల అనేక మంది విద్యార్థినీ విద్యార్థులకు విద్య బుద్ధులు అందించారు అందులో ఎందరో విద్యార్థిని విద్యార్థులు ఈరోజు ఉన్నత స్థాయిలో ఉన్నారు అని చెప్పుటకు గర్వంగా ఉంది అలాంటి గురువు నేడు ఉద్యోగ విరమణ పొందుతున్నారు అంటే ఒక పక్క బాధగా ఉన్నాకూడా ఏ ఉద్యోగికైనా వారి వారి వయస్సు రీత్యా ఉద్యోగ విరమణ అనేది తప్పని సరిగా ఉంటుంది కావున వారు వారియొక్క ఉద్యోగ బాధ్యతల రీత్యా వారియొక్క కుటుంబం విషయంలో ఎన్నో విషయాలు మంచి చెడులకు దూరంగా ఉండి ఉంటారు కాబట్టి ఇప్పుడు ఉద్యోగ విరమణ పొందిన అనంతరం వారు వారి కుటుంబంతో సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుధాకర్,ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# మద్యం సేవించి వాహనం నడుపుతున్నారా..?జైలు శిక్ష తప్పదు.

- మద్యం సేవించి పట్టుపడితే గరిష్టంగా ఆరు నెలల జైలు శిక్ష
- మద్యం సేవించి పట్టుబడిన 18 మంది మందు బాబులకు జైలు శిక్షలు.
- జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే



**రాజన్న సిరిసిల్ల /ప్రజావాణి :**మద్యం సేవించి వాహనాలు నడిపిన మందుబాబులకు జైలు శిక్షతో పాటు జరిమానాలు తప్పవని జిల్లా ఎస్పీ మహేష్ గీతే హెచ్చరించారు.సిరిసిల్ల సబ్ డివిజన్ పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్ల లలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో 20 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడగా వారిని పోలీసులు శుక్రవారం సిరిసిల్ల కోర్టులో హాజరుపరచగా మేజిస్ట్రేట్ ప్రవీణ్ జైలు శిక్షలు,జరిమానాలు విధిస్తూ తీర్పు వెల్లడించినట్లు ఎస్పీ తెలిపారు..

విధించిన జైలు శిక్ష,జరిమానాల వివరాలు.

1.09 మందికి ఒక రోజు జైలు శిక్ష, ఒక్కొక్కరికి 4000,రూపాయల జరిమాన.

2.07 మందికి రెండు రోజుల జైలు శిక్ష, ఒక్కొక్కరికి 5000 రూ. జరిమానా

3.ఇద్దరికి మూడు రోజుల జైలు శిక్ష, ఒక్కొక్కరికి 5000

4. ఇద్దరికి ఒక్కొక్కరికి 10,000/- రూపాయల జరిమాన.

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా నిర్వహిస్తున్న "ూతీతీఅజవ ూశ్రీఅజవ" కార్యక్రమంలో భాగంగా మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు గురై కుటుంబాలను రోడ్డున పడేయొద్దని, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం వల్ల తమతో పాటు ఎదురుగా వచ్చే వారి కుటుంబాల్లో కూడా విషాదం నింపవద్దని హెచ్చరించారు.మద్యం సేవించి కేసుల పలు అయితే భవిష్యత్తులో ఉద్యోగ మరియు ఉపాధి అవకాశాలపై ప్రభావం పడే అవకాశం ఉందని, పోలీస్ వెరిఫికేషన్ సమయంలో ఇబ్బందులు తలెత్తవచ్చని హెచ్చరించారు.అలాగే ట్రాఫిక్ మరియు రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘించే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.జిల్లా వ్యాప్తంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు,వాహన తనిఖీలు నిర్వహించాడం జరిగుతుందని,మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# కాంగ్రెస్ కూటమి దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన తెలిపిన బిజెపి మండల శాఖ

**నేలకొండపల్లి ప్రతినిధి, మన ప్రజావాణి ఏప్రిల్ 18:**నేలకొండపల్లి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ నున్న రవికుమార్ హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ దశాబ్దాలుగా నలుగుతున్న మహిళా రిజర్వేషన్ల కలను నిజం చేసే సువర్ణావకాశం నిన్న పార్లమెంట్ ముందుకు నరేంద్ర మోడీ నేతృత్వంలో వచ్చింది. కానీ కాంగ్రెస్ పార్టీ కూటమి రాజకీయ స్వార్థం కోసం కొందరు సభ్యులు దీనికి వ్యతిరేకంగా ఓటు వేసి, దేశంలోని కోట్లాది మంది మహిళల ఆశలపై నీళ్లు చల్లారు.చట్టసభల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించడం ద్వారా వారిని నిర్ణయాధికారంలో భాగస్వాములను చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యం. దీనిని వ్యతిరేకించడం అంటే మహిళా పురోగతిని, వారి రాజకీయ ఎదుగుదలను



అడ్డుకోవడమే.ప్రతిపక్షాలు డీలిమిటేషన్ సాకుతో ఈ బిల్లును అడ్డుకున్నాయి. నిజానికి మహిళా రిజర్వేషన్లు పారదర్శకంగా, శాస్త్రీయంగా అమలు కావాలంటే డీలిమిటేషన్ ప్రక్రియ అవసరం. కానీ, దీనిని నెపంగా చూపి బిల్లును ఓడించడం శోచనీయం. రాజ్యాంగ సవరణకు అవసరమైన మూడింట రెండొంతుల మెజారిటీ రాకుండా అడ్డుకుని, మహిళా బిల్లు వీగిపోయేలా చేశారు.మహిళలంటే కేవలం ఇందిరా గాంధీ సోనియా గాంధీ ప్రియాంక గాంధీ మాత్రమే అనుకొని మిగతా సామాన్య మహిళలకు చట్టసభల్లో వారి గొంతుక వినిపించే అవకాశం ఉండకూడదు అని కుట్రపూరితంగా ఈ బిల్లును అడ్డుకున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నున్న రవికుమార్ మండల కార్యదర్శి మల్లెబోయిన గోవిందరావు దుర్గారావు సూరేపల్లి జ్ఞానరత్నం కొండ హర్షవర్ధన్ స్వామి దాసు ఎలిగేటి గిరి కందరబోయిన గోపి మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు ఖందరబోయిన వెంకటరమణ నాగాచారి తేజ వత్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య విద్యార్థి ఆత్మహత్యపై సిబిఐ విచారణ చేపట్టాలి

- టిజియుఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు డిమాండ్

**రాయికల్: ఏప్రిల్ 18 (ప్రజావాణి):**ఉస్మానియా మెడికల్ కళాశాలలో వైద్య విద్యా పీజీ చదువుతున్న గిరిజన విద్యార్థి డాక్టర్ సురేష్ నాయక్ అకాల మరణం అత్యంత దురదృష్టకరం బాధాకరమని తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం టిజియుఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు అన్నారు.ఆయన మరణం వెనుక ఉన్న పరిస్థితులు చూస్తే, ఇది ఒక వ్యక్తిగత విషాదం మాత్రమే కాదు విద్యా వ్యవస్థలో కొనసాగుతున్న తీవ్రమైన లోపాలకు,ముఖ్యంగా ర్యాగింగ్ అనే దుష్ప్రవర్తనకు ప్రతీకగా కనిపిస్తోందని అన్నారు.ఈరోజుల్లో వైద్య విద్యలో పీజీ సీటు పొందిన బడుగు బలహీన వర్గాల విద్యార్థులు,తమకు ఇష్టం లేని బ్రాంచ్ వచ్చినా, మధ్యలో వదిలి వెళ్ళే అవకాశం లేకుండా 20 లక్షలు నుంచి 50 లక్షల వరకు భారీ బాండ్లతో బంధించబడుతున్నారని అన్నారు. ఈ విధానం విద్యార్థులపై తీవ్రమైన మానసిక ఒత్తిడిని సృష్టిస్తోందని,దీనిని వెంటనే ఎత్తివేయాలని,సురేష్ నాయక్ ఉస్మానియా వంటి ప్రతిష్ఠాత్మక సంస్థలో ఫ్రీ సీటు ద్వారా చేరినా, అక్కడి సీనియర్ విద్యార్థుల నుండి ఎదురైన వేధింపులు,ర్యాగింగ్,అధిక పనిభారం కారణంగా తీవ్ర మానసిక ఒత్తిడికి గురయ్యారని అన్నారు. తన సమస్యలను బయటపెట్టడానికి కూడా భయపడే పరిస్థితి ఏర్పడిందని,కుటుంబ సభ్యులు అడిగినప్పుడు కూడా "నా సమస్య నేనే పరిష్కరించు



కుంటా" అని చెప్పి తన బాధను లోపలే దాచుకున్నాడన్నారు. చివరికి ఈ ఒత్తిడిని తట్టుకోలేక అతను ప్రాణాలు తీసుకోవడం దురదృష్టకరం,మన సమాజానికి సిగ్గుచేటన్నారు.ఇంకా మనం స్వాతంత్ర్యం రాకపూర్వం భారతదేశంలో ఉన్నామా? అనే ఆలోచన వస్తుందని,ప్రస్తుతం ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో ర్యాగింగ్ పూర్తిగా నిర్మూలం కాలేదని,చాలా మంది విద్యార్థులు భయంతో బయట చెప్పుకోలేని పరిస్థితిలో ఉన్నారని,సీనియర్స్, కొంతమంది ఫ్యాకల్టీ సభ్యుల సహకారంతో కూడా ఒత్తిడులు, బెదిరింపులు కొనసాగుతున్నాయని వాపోయారు. ప్రాక్టికల్స్, పరీక్షలలో ఇబ్బందులు పెడతారనే భయంతో విద్యార్థులు మౌనం వహిస్తున్నారని,గతంలో కూడా వరంగల్ మెడికల్ కాలేజీలో డాక్టర్ ప్రీతి పీజీ విద్యార్థిని కూడా ఇలాంటి వేధింపులు, ర్యాగింగ్ వల్ల ఆత్మహత్య చేసుకున్న విషయం భారతదేశం అంతట సంచలం సృష్టించిందని,డాక్టర్ ప్రీతి ఆత్మహత్య కేసులో ప్రభుత్వం నిందితులపై కఠినమైన చర్యలు తీసుకోకపోవడం మరియు అన్ని మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ పై అవగాహన సదస్సులు నిర్వహించకపోవడం వల్ల ఈరోజు ప్రతిష్ఠాత్మకమైన ఉస్మానియా మెడికల్ కాలేజీలో మరియొక పీజీ విద్యార్థి సురేష్ నాయక్ ఆత్మహత్య చేసుకోవడం రాష్ట్ర వైద్య విద్య వ్యవస్థలోని లోపాలను స్పష్టంగా తెలియజేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.డాక్టర్ సురేష్ నాయక్ కుటుంబాన్ని తక్షణమే ఆదుకోవాలని,కుటుంబానికి 10 కోట్లు నష్టపరిహారం ఇవ్వాలని,కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు.భవిష్యత్తులో రాష్ట్ర వైద్య విద్య విద్యార్థులు కానీ ఇతర ఉన్నత విద్యార్థులు ఇలాంటి పరిస్థితులను ఎదుర్కోకుండా ప్రభుత్వం తక్షణమే వివిధ విశ్వవిద్యాలయాల రిటైర్డ్ హైకోర్టు జడ్జి తో కమిటీ వేసి చర్యలు తీసుకోవాలని తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం టిజియుఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

# ఉపాధి హామీ కూలీల సంఖ్యను పెంచాలి

- గ్రామాల్లో పారిశుద్ధ్యం పై దృష్టి సారించాలి.
- జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి జయదేవ్ ఆర్య.

**రాయపోల్ ఏప్రిల్.18.( ప్రజావాణి):**ఉపాధి హామీ కూలీల సంఖ్య ప్రతి గ్రామపంచాయతీలో 100 మందికి పెంచాలని ఇందుకొరకు తగిన విధంగా పనులను గుర్తించి చేపట్టాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి జయదేవ్ ఆర్య అన్నారు. శనివారం సిద్ధిపేట జిల్లా రాయపోల్ మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు మరియు ఉపాధి హామీ సిబ్బందికి నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఉపాధి పనులు జరుగుతున్న ప్రదేశాల్లో కూలీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సిబ్బంది కృషి చేయాలని పేర్కొన్నారు. పనులు చేపట్టిన కూలీలకు



వెంటనే బిల్లులు అందే విధంగా సిబ్బంది కృషి చేయాలని సూచించారు. ఉపాధి కూలీల సంఖ్యను మరింత పెంచాల్సిన అవసరం సిబ్బందిపై ఎంతో ఉందన్నారు.అనంతరం జిల్లా పంచాయతీ అధికారి రవీందర్ గారు పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించి గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ లోపం



లేకుండా చూడాలన్నారు.ట్రాక్టర్ ద్వారా చెత్త సేకరణ చేసి డంపింగ్ షెడ్ కు చేర్చాలన్నారు.అదే విధంగా మురుగు నీటి కాలువలు పరిశుభ్రంగా ఉంచాలని వేసవిలో తాగడానికి ఇబ్బంది కాకుండా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ ఏపీఓ జనార్ధన్ ఎంపిఓ శివకుమార్ పంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# లేబర్ కోడ్ లను ఉపసంహరించుకోవాలి

- నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపిన కార్మికులు
- ఏఐఎఫ్టియు ఆధ్వర్యంలో

**మందమర్రి, (మన ప్రజావాణి) ఏప్రిల్ 18:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్ లను ఉపసంహరించుకోవాలని కాసిపేట గని నందు కార్మికులు నల్ల బ్యాడ్జీలు పెట్టి నిరసన ప్రకటించడం జరిగింది. ఏఐఎఫ్టియు ఆధ్వర్యంలో.ఈ కార్యక్రమం లో కార్మికులనుద్దేశించి ఏఐఎఫ్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొల్ల అంజయ్య మాట్లాడుతూ ఐక్య సంఘటన ద్వారానే కార్మికుల సమస్యల పరిష్కరం అవుతాయని విప్లవకార్మిక సంఘాలు పిలుపునిస్తున్నాయన్నారు.దేశంలో జరుగుతున్న ప్రైవేటీకరణ , కాంట్రాక్టీకరణ, నివారించడంలో జాతీయ కార్మిక సంఘాలు పూర్తిగా విఫలం అయ్యాయి. ప్రైవేటీకరణ, కాంట్రాక్టీకరణ, సింగరేణిలో పెరిగిపోతున్న నేపథ్యంలో సింగరేణి పరిరక్షణ పట్ల వీరి చిత్తశుద్ధిని కార్మిక వర్గం అర్థం చేసుకోవచ్చు, రిజిస్టర్ కార్మిక సంఘాలు(విప్లవ) సమ్మెలు చేయిస్తే ఒప్పందాలు చేసుకున్న చరిత్ర ను జాతీయ సంఘాల నేతలు ముఖ్యంగా ఏఐటీయూసీ నేతలు మరిచినట్టు ఉన్నారు. సింగరేణి బొగ్గు బ్లాక్ల వేలం పాటలను వ్యతిరేకిస్తూ చిన్న సంఘాలు ఆందోళన కార్యక్రమాలు చేస్తుండగా సి అండ్ ఎం డి పిలుపునందుకొని సింగరేణి భవన్ కు చేరిన



జాతీయ సంఘాల నాయకులు. సింగరేణి భవిష్యత్తు, కొత్త గనుల,పాత గనుల మూసివేత విషయాలతో స్టేటస్ రిపోర్టు చేతిలో పెడితే డూ డూ బసవన్నల్లా తలలూపి వచ్చిన జాతీయ సంఘాల నేతలు, తెలంగాణ డిప్యూటీ సీఎం కి సింగరేణి బొగ్గు గనుల వేలం పాటలకు వ్యతిరేకం కాదు అని ప్రత్యుత్తరాలు నడిపించుకున్న కార్మిక విద్రోహులు ఏఐటీయూసీ తో పాటు మిగతా కార్మిక సంఘం నాయకులు.ఈరోజు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక వర్గంపై చేస్తున్న దాడిని ఎదుర్కోవడానికి బలమైన ఐక్యకార్మిక ఉద్యమం ఎంతో అవసరం,కార్మికవర్గ శ్రేయస్సు, సింగరేణి పరిరక్షణ కోసం కార్మికవర్గం "మిలిటెంట్ పోరాటాలను" నిర్మించాల్సిన సమయంఇది.ముఖ్యంగా ఎన్నికల్లో పాలకవర్గ పార్టీలతో ఓట్లు సీట్లు పంచుకున్న,పొత్తులు పెట్టుకున్న దేశవ్యాప్తంగా వస్తున్న కార్మిక వ్యతిరేక చట్టాలను విధానాలను మార్పులను ఏఐటియుసి తోపాటుఇతరజాతీయ సంఘాలు అడ్డుకోలేకపోయాయి అనేదినగ్న సత్యం.రాష్ట్ర ప్రభుత్వం కూడా బేషరతుగా కేంద్ర ప్రభుత్వ బొగ్గు గనుల వేలం పాటలను రాష్ట్రంలో రద్దు చేయాలని, సింగరేణి ఎక్స్ప్లోరేషన్ చేసిన బొగ్గు నిక్షేపాలున్న అన్ని బ్లాక్ లను సింగరేణికి కేటాయించాలని డిమాండ్ చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిస్తున్నది. మరి ముఖ్యంగా (రిజిస్టర్) విప్లవ కార్మిక సంఘాలను విడదీసి ఐక్య సంఘటన కు ప్రత్యక్షంగా జాతీయ కార్మిక సంఘాలు విభజించి పాలించుఅనే ద్వందనీతి కిపాల్పడుతున్నాయి. రిజిస్టర్ కార్మిక సంఘాలు ఐక్య సంఘటన కట్టి కార్మికుల సమస్యల, పరిష్కారం కోసం పోరాటాలు చేయాల్సిన అవసరం ఆసన్నమైనది. విప్లవ కార్మిక సంఘాలు ఒక తాటిపై ఉండి ఉద్యమాలు నిర్మించాలని కోరుకుంటున్నామన్నారు. నిరసన కార్యక్రమలో సింగరేణి గని కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు అంబాల మహేందర్ . బెల్లంపల్లి ఏరియా నాయకులు ఎన్నం శంకర్, జిల్లాల మోహన్ , ఏఐఎఫ్టియు రాష్ట్రనాయకులు ఎం. పోచమల్లు, టి యు సి ఐ రాష్ట్ర నాయకులు గోగర్ల శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## మక్కల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్



**చెన్నారావుపేట ఏప్రిల్ 18 (ప్రజావాణి) :**మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మక్కల కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్ శుక్రవారం సందర్శించారు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు.. ఆయన స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి కేంద్రానికి చేరుకొని, రైతులు విక్రయానికి తెచ్చిన మక్కలను పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం మక్కల మద్దతు ధరను క్వింటాకు రూ.2,400 గా నిర్ణయించిందని తెలిపారు. రైతులు తక్కువ ధరకు అమ్ముకొని దళారుల చేతిలో మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.రైతుల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని శ్రీనివాస్ స్పష్టం చేశారు. ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్, జిల్లా కార్యదర్శి మోగిలి వెంకట్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట రమేష్, సీఈవో చిట్టె రవి, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఈర్యా నాయక్, బండి మల్లయ్య, బండి సారయ్య, సొసైటీ సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## హిందూ సమ్మేళనం కరపత్రం ఆవిష్కరణ



**రాయికల్: ఏప్రిల్18(ప్రజావాణి):**హిందూ సమ్మేళన కరపత్రాన్ని నాగారం ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం హిందూ సమ్మేళన సమితి గౌరవాధ్యక్షులు,మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్, అధ్యక్షులు ఎనుగందుల రమేష్, ప్రధాన కార్యదర్శి దాసరి గంగాధర్ మరియు కార్యవర్గం ఆధ్వర్యంలో ఘనంగా ఆవిష్కరించారు. స్థానిక శ్రీ సరస్వతి శిశు మందిర్ ఆవరణంలో ఏప్రిల్ 28 మంగళవారం సాయంత్రం 5 :30 గంటల నుండి ఆధ్యాత్మిక మహోత్సవ కార్యక్రమం జరుపుతున్నట్లు హిందూ సమ్మేళన కార్యక్రమానికి భగవద్గీత ప్రచారకులు శ్రీశ్రీశ్రీ రాధా మనోహర్ దాస్ స్వామివారు అనుగ్రహం భాషణం చేస్తారని, తెలంగాణ ప్రాంత గ్రామ వికాస ప్రముఖ్ జిన్నా సత్యనారాయణ రెడ్డి లు సనాతన ధర్మం గూర్చి మార్గదర్శనం చేస్తారని, అలాగే శ్రీగోపూజ, సామూహిక శ్రీహనుమాన్ చాలీసా పారాయణం, భజన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుందని తెలిపారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలందరూ కూడా సకుటుంబ సపరివార సమేతంగా తరలిరావాలని కోరారు.అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ వ్యవస్థ కలదని వేలాదిగా తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హిందూ సమ్మేళన సమితి బాధ్యులు కోరారు.

# వాగ్దేవి పురస్కార గ్రహీత కు ఘన సన్మానం

**రాయికల్:ఏప్రిల్ 18 (ప్రజావాణి):** తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, జాతీయ తెలుగు సారస్వత పరిషత్, తెలుగు భాష చైతన్య సమితి,సర్వేజన ఫౌండేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ వాగ్దేవి పురస్కారం అందుకున్న చెరుకు మహేశ్వర శర్మ ను రాయికల్ పట్టణం లోని జిల్లా



పరిషత్ ఉన్నత పాఠశాల సముదాయం ప్రధానోపాధ్యాయులు కాపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.తమ పాఠశాలకు చెందిన తెలుగు పండితులు చెరుకు మహేశ్వర శర్మ రాష్ట్ర స్థాయిలో కందుకూరి వీరేశలింగం పంతులు స్మారక జాతీయ వాగ్దేవి పురస్కారం అందుకోవడం అభినందనీయమని వారన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.రాజశేఖర్,అయిత పద్మ,గుండేటి తరంగిణి ఏనుగు రజిత,పుర్రె రమేష్,సంగాత్రి శోభ యం.డి.రాజమహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో చలివేంద్రం ప్రారంభించిన సీఐ రంజిత్ రావు



**ప్రజావాణి శాయంపేట :** మండల కేంద్రంలోని కూడలిలో కీర్తిశేషులు బాసని కైలాసం, కనక లక్ష్మి, రమాదేవి ఎక్స్ ఎంపీపీ గార్ల జ్ఞాపకార్థం మాజీ ఎంపీపీ తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ బోర్డు మెంబర్ బాసని చంద్రప్రకాష్ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శాయంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ రంజిత్ రావు ఎస్సై జక్కుల పరమేశ్వర్ తో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో మాజీ ఎంపీపీ బాసని చంద్రప్రకాష్ వారి తల్లిదండ్రుల, భార్య జ్ఞాపకార్థంగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. మండల కేంద్రానికి పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు చలివేంద్రం దాహార్తి తీర్చడానికి తోడ్పడుతుందని అన్నారు. ప్రజలు చలివేంద్రాన్ని ఉపయోగించుకుని దాహం తీర్చుకోవాలి అని కోరారు. ఇంకా ఎవరైనా దాతలు ముందుకు వచ్చి మండలంలోని ప్రధాన కూడళ్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో బాసని లక్ష్మీనారాయణ, సదాశివుడు, వెంకటపతి, చంద్రమౌళి, సామల రవీందర్, బాసని వెంకటేశ్వర్లు, గడ్డం బాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల ఫోరం నాయకులను అరెస్టు చేయడం సిగ్గుచేటు

- హుజురాబాద్.నియోజకవర్గంఉద్యమకారుల ఫోరం అధ్యక్షులుజేకే



**జమ్మికుంట ఏప్రిల్ 18 (ప్రజావాణి):**కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో ఉద్యమకారులకు 250 గజాల భూమి. పెన్షన్.సంక్షేమ బోర్డు లాంటి హామీల ను ఇవ్వడం జరిగిందిరెండున్నర సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఉద్యమకారుల ఇచ్చిన హామీపై ఎలాంటి స్పష్టత లేకుండా ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా కాలయాపన చేస్తున్న సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఓరుగంటి ఆనంద్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కనకం కుమార స్వామి ఆధ్వర్యంలో వందలాది మంది ఉద్యమకారులు సెక్రటేరియట్ ముట్టడి సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులను అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం అన్యాయం,అక్రమం. తెలంగాణ రాష్ట్రం కోసం లాఠీ దెబ్బలు తుపాకీ తూటాలు ధర్నాలు రాస్తారోకోలు ఎన్నో కార్యక్రమాలు చేసి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ కోసం కొట్లాడిన వాళ్ళు ఇప్పటికీ కన్నీరు పెట్టుకోవడం ఈ ప్రభుత్వాలకు శుభసూచకం కాదని ఇకనైనా మేనిఫెస్టోలో చెప్పిన విధంగా కాలయాపన లేకుండా తక్షణమే ఉద్యమకారులకు 250 గజాల భూమి పెన్షన్ మరియు వెల్ఫేర్ బోర్డ్ విషయమై విధివిధానాలను ప్రకటిస్తూ కమిటీ వేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాం.

## పరిగి శాసనసభ్యులు డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి ఆదేశానుసారం..



**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా ఏప్రిల్18:**పూడూరు మండలంలోని అంగడి చిట్టెంపల్లి గ్రామంలో పిఎసిఎస్ గోదాంలో మార్క్ ఫెడ్ ద్వారా పిఏసిస్ పూడూరు ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రము ఏర్పాటు చేయడం జరిగింది.ఈ యొక్క మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని జిల్లా అధికారులతో కలిసి ప్రారంభించిన పరిగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భూమన్న పరశురాం రెడ్డి,ఏ మ్ సి చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల కోసం గిట్టుబాటు ధర కింద మొక్కజొన్నలకు క్వింటాలుకు 2400 రూపాయల చొప్పున ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఈ యొక్క అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,ఏమ్ సి డైరెక్టర్ రమేష్,ఆత్మ డైరెక్టర్ తౌరియా నాయక్,పూడూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురేందర్ ముదిరాజ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అజీమ్ పటేల్,శ్రీనివాస్,శివ,వివిధ గ్రామాల సర్పంచులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు పాల్గొన్నారు.

ఆదివారం, ఏప్రిల్ 19, 2026
మన సహచర్య ప్రజావాణి తెలుగు డైలీ



# గోదావరిఖనిలో రోడ్డు ప్రమాదం -- టీచర్ మృతి



**ప్రజావాణి // గోదావరిఖని రామగుండం, ఏప్రిల్ 18:** ఉదయం 7:45 గంటల సమయంలో ఎన్టీఆర్ నగర్‌కు చెందిన వెన్నెల (26) స్కూటీపై స్కూల్‌కు వెళుతుండగా ఇందిరానగర్ వద్ద ట్రక్ ఢీకొట్టింది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆమెను స్థానికులు ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ 8:50 గంటలకు మృతి చెందింది.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కన్నాల గ్రామంలో ఉచిత కుట్టు మిషన్ కేంద్రం ఏర్పాటు.



**మంథని. మన ప్రజావాణి. మంథని** మండలంలోని కన్నల గ్రామంలో ఈరోజు స్వయం సహాయక సంఘాలలోని మహిళలను వ్యాపారవేత్తలుగా చేయాలని లక్ష్యంతో సెర్ఫ్ అలీఫ్ సంయుక్తంగా నిర్వహిస్తున్న భాగంగా ఈరోజు మన గ్రామంలో సెర్ఫ్ అలీఫ్ అధికారులు కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ గట్టయ్య యాదవ్ చే ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా గట్టయ్య మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా అభివృద్ధి పరచడమే మంత్రి శ్రీధర్ బాబు ఆశయమని మహిళా సంఘాల అభివృద్ధి కోసం ఎన లేని కృషి చేస్తున్నాడని అన్నారు ఈ కార్యక్రమంలో సెర్ఫ్ అలీఫ్ అధికారులు గ్రామ సర్పంచ్ వార్డు సభ్యులు కృష్ణవేణి రజిత గ్రామసీఏ కోమలత మహిళా సంఘాల లీడర్లు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# వికారాబాద్ జిల్లాలో టీఓఎస్ఎస్ పరీక్షలకు కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు..



● **జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,ఐపిఎస్**

**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా, ఏప్రిల్ 18:**ఈ నెల 20వ తేదీ నుండి 27వ తేదీ వరకు నిర్వహించనున్న తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఎస్ఎస్సీ మరియు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా వ్యాప్తంగా కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి వికారాబాద్ టౌన్‌లో రెండు ఎస్ఎస్సీ,రెండు ఇంటర్మీడియట్ కేంద్రాలు, అలాగే తాండూరు టౌన్‌లో ఒక ఎస్ఎస్సీ మరియు రెండు ఇంటర్మీడియట్ కేంద్రాలను కేటాయించినట్లు పేర్కొన్నారు.పరీక్షలు జరిగే అన్ని కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సంబంధిత ఎస్.హెచ్.ఓలు మరియు ఇన్‌స్పెక్టర్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు ఎస్పీ వివరించారు.పరీక్షల సమయంలో అవాంఛనీయమైన సంఘటనలు అరికట్టడానికి పరీక్షా కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని ఆదేశించారు.పరీక్ష కేంద్రాల పరిసరాలలో అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తులపై నిఘా ఉంచడంతో పాటు,నిబంధనలు అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని,అభ్యర్థులు ఎటువంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసుకోవాలని,బందోబస్తు ఏర్పాట్లను పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తారని ఎస్పీ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# మే 5న హనుమాన్ శోభాయాత్ర ఘనంగా జరుపుకోవాలి

● **మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశం**



**జమ్మికుంట ఏప్రిల్ 18 (ప్రజావాణి)** జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశం జమ్మికుంట పట్టణం లో మే 5వ తేదీన హనుమాన్ శోభాయాత్ర ఘనంగా నిర్వహించుకునేందుకు గాను రాజకీయ పార్టీలకు అతీతంగా హిందూ బంధువులుయువకులు తదితరులతో 20 మందితో ఒక కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది ఇందులో హిందూ సేవాసమితి వారు బ్రదర్స్ టీమ్ వారితో కలిపి కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది అని తెలుపుతూ మే 5వ తేదీన హనుమాన్ శోభాయాత్ర లో హనుమాన్ భక్తులు కౌన్సిలర్స్,మాజీ కౌన్సిలర్స్,మాజీ ప్రజా ప్రతినిధులు,హిందూ బంధువులు, యువకులు పట్టణ ప్రజలు అందరూ హాజరై ఇట్టి శోభాయాత్ర ఘనంగా నిర్వహించుకునేందుకు సహకరించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్ కౌన్సిలర్లు చింతల శ్రీనివాస్ పోల్నేని అజయ్ మంద రాజేష్ఎర్రవెల్లి సంపత్ రావుఆకుల రాజేందర్ సాయి రామ్ తిరుపతి రెడ్డి రమేష్.రాము తిరుపతి ప్రవీణ్ సాయి అఖిల్ తదితరులు పాల్గొన్నారు

# ఆపదలో ఉన్న వ్యక్తికి అండగా నిలిచిన డీసీఎచ్ఎస్ డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్

● **జిల్లా కలెక్టర్ అనుదీప్ దు రిశెట్టి అంటున్న డాక్టర్ రాజశేఖర్ గౌడ్**





**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజా వాణి** :నరసింహ స్వామి దేవాలయం సమీపంలో ఒక గుర్తు తెలియని వ్యక్తి ఫిట్స్ కారణంగా అకస్మాత్తుగా కిందపడిపోవడంతో అదే సమయంలో ఆ రోడ్డు మార్గంలో వెళ్తున్న డి.సి.హెచ్.ఎస్ డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్ పరిస్థితిని గమనించి వెంటనే స్పందించారు.తక్షణమే బాధితుడి వద్దకు చేరుకుని అతని రక్తపోటును పరీక్షించి, పరిస్థితి తీవ్రంగా ఉన్నట్లు గుర్తించారు. సమయస్ఫూర్తితో వ్యవహరించిన డాక్టర్ రాజశేఖర్ గౌడ్ ఆలస్యం చేయకుండా తన సొంత వాహనంలో బాధితుడిని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ విధుల్లో ఉన్న వైద్యులతో మాట్లాడి, బాధితుడికి తక్షణమే తగిన మరియు మెరుగైన వైద్య చికిత్స అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు.ఈ ఘటనలో డాక్టర్ రాజశేఖర్ గౌడ్ చూపిన మానవతా దృక్పథం, సేవాభావం మరియు సమయస్ఫూర్తి ప్రజల ప్రశంసలు అందుకుంటోంది. అలాగే డాక్టర్ రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ "అరైవ్ అలైవ్" రోడ్ సేఫ్టీ కార్యక్రమం భాగంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ ఇచ్చిన విలువైన సూచనలు మరియు మార్గదర్శకాల మాకు ఆదర్శంగా ఉన్నాయని తెలిపారు.

# మహిళల రిజర్వేషన్ బిల్లుపై కాంగ్రెస్ వైఖరికి విడ్డూరం.

● **మండల బిజెపి ప్రధాన కార్యదర్శి నీల స్వామి.**



**రాయపోల్ ఎప్రిల్ 18.( ప్రజావాణి).**భారతీయ జనతా పార్టీ రిజర్వేషన్ బిల్లుకు వ్యతిరేకంగా కాంగ్రెస్ కూటమి వ్యతిరేకించడం సిగ్గుచేటు అని సిద్దిపేట జిల్లా రాయపోల్ బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నీల స్వామి విమర్శించారు. శనివారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ కూటమి నిర్ణయాన్ని తీవ్రంగా ఖండించారు. దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నారీశక్తి వందన్ చట్టం ద్వారా మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించారని గుర్తుచేశారు. మహిళలు అన్ని రంగాల్లో పురోగతి సాధించి దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ చట్టానికి విస్తృత మద్దతు లభించిందన్నారు.అయితే, పార్లమెంటులో ఈ బిల్లుకు కాంగ్రెస్ కూటమి ప్రజాప్రతినిధులు వ్యతిరేకంగా ఓటు వేయడం మహిళల సాధికారతకు విరుద్ధమని ఆయన విమర్శించారు. మహిళల హక్కులను కాపాడాల్సిన పార్టీలు ఇలాంటి కీలక అంశాల్లో వ్యతిరేకంగా నిలవడం దురదృష్టకరమన్నారుఇప్పటికైనా మహిళలు కాంగ్రెస్ పార్టీ కుట్రలను గుర్తించి, మహిళల అభ్యున్నతికి అడ్డుపడుతున్న వారికి రానున్న ఎన్నికల్లో ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.
మహిళల అభ్యున్నతికి కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలను అడ్డుకోవడం సమంజసం కాదన్నారు. మహిళలకు సమాన అవకాశాలు కల్పించడమే నిజమైన అభివృద్ధి మార్గమని తెలిపారు. మహిళా బిల్లును వ్యతిరేకించిన పార్టీలను రాను ఎన్నికల్లో మహిళలు ఐక్యంగా ఉద్యమించి ఆ పార్టీని ఓడించి బిజెపిని గెలిపించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ కూటమి బిల్లును వ్యతిరేకించి మహిళ రిజర్వేషన్ బిల్లును అడ్డుకోవడం బాధాకరమన్నారు. భవిష్యత్తులో మహిళల ఆగ్రహానికి కాంగ్రెస్ పార్టీ గురికాక తప్పదని హెచ్చరించారు.


# అమర రాజా విద్యాలయం లో ఘనంగా దశాబ్ది ఉత్సవాలు.



**తవణంపల్లి, ఏప్రిల్ 18 ప్రజావాణి:**నిరుపేద గ్రామీణ విద్యార్థిని విద్యార్థులకు అత్యున్నత ప్రమాణాలతో విద్యాభ్యాసాన్ని అందిస్తున్న తవణంపల్లి మండలం దిగువ మాఘం గ్రామంలోని అమరరాజా విద్యాలయం తన విద్యా ప్రస్థానంలో ఒక విశిష్ట మైలురాయిని చేరుకుంటూ, స్థాపనకు పదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా దశాబ్ది ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చిత్తూరు జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శ్రీ తుషార్ దూడి మాట్లాడుతూ, "గల్లా రామచంద్ర నాయుడు అమర రాజా సంస్థలను స్థాపించి జిల్లా లో అనేకరకాల సేవల అందిస్తున్నారని ఇందులో భాగంగా విద్యాసంస్థలు స్థాపించి నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో విలువలతో కూడిన విద్యను అందిస్తున్నారని విద్యార్థులు కూడా ఈ అవకాశానికి చేరుకొని విద్య అనేది వ్యక్తిత్వ వికాసానికి మూలస్తంభం, కావున విద్యార్థులు క్రమశిక్షణ, నిబద్ధతతో ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆయన సూచించారు.అమర రాజా ఫౌండర్ చైర్మన్ శ్రీ గల్లా రామచంద్ర నాయుడు మాట్లాడుతూ, "గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన విద్యను విస్తరించడం ద్వారా సమాజ అభివృద్ధికి దోహదపడటం మా కట్టుబాటు" అని తెలిపారు.అమర రాజా అడ్వాన్స్‌డ్ సెల్ టెక్నాలజీస్ మాజీ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి (సీఈఓ) విజయానంద్ మాట్లాడుతూ "అమరరాజా విద్యాలయం కేవలం విద్య బోధనకే పరిమితం కాకుండా, విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, నైతిక విలువలు, సామాజిక బాధ్యతను పెంపొందించే సమగ్ర విద్యను అందిస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో అంతర్జాతీయ ప్రమాణాల విద్యను అందించడం మా లక్ష్యం" అని తెలిపారు.అమర ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డా. గౌరినేని రమాదేవి మాట్లాడుతూ, "విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అకాడమిక్ విద్యతో పాటు సాంస్కృతిక, నైతిక విలువల పెంపకం అత్యంత అవసరం. అమరరాజా విద్యాలయం ఆ దిశగా ఆదర్శంగా నిలుస్తోంది" అని పేర్కొన్నారు.అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆలోచించాయి. పాటలు, నృత్యాలు, నాటికలు భారతీయ సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబిస్తూ ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. ఈ కార్యక్రమంలో రాజన్న ఫౌండేషన్ హెడ్ రాళ్లపల్లి సతీష్, పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి ఎన్. జయశ్రీ, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, స్థానిక ప్రజలు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# 7 రోజుల సంక్షేమ వారాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి

● **రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు**







**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (ఏప్రిల్ 18):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు నిర్వహించనున్న 7 రోజుల సంక్షేమ వారాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సూచించారు. శనివారం రోజు హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంక్షేమ శాఖల అధికారులతో సంక్షేమ వారం నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా ప్రభుత్వ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలలో ఎస్సి, ఎస్టి, బిసి, మైనారిటీ విద్యార్థులకు సంబంధించి పారిశుద్ధ్య పనులు చేపట్టాలని తెలిపారు. విద్యార్థులకు క్విజ్, విద్యా విశ్లేషణ, చిత్రలేఖనం, పెయింటింగ్ పోటీలు నిర్వహించాలని సూచించారు. వసతి గృహాలలో అవసరమైన మరమ్మత్తు పనులు చేపట్టడంతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశాలు నిర్వహించి వసతులపై చర్చించాలని తెలిపారు. స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు, వేసవి శిబిరాలు, బడిబాట కార్యక్రమాలను నిర్వహించాలని, రైతు రిజిస్ట్రీ 100 శాతం పూర్తి చేయాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు జిల్లాలో సంక్షేమ వారాన్ని పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలోని ఎస్సి, ఎస్టి, బిసి, మైనారిటీ గురుకులాలు, వసతి గృహాలలో వంటగది, పారిశుద్ధ్యం, మరమ్మత్తు పనులు చేపడతామని, విద్యార్థులకు వివిధ విభాగాల్లో పోటీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు, తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశాలు నిర్వహించడంతో పాటు వేసవి శిబిరాలు, బడిబాట కార్యక్రమాలను సమన్వయంతో అమలు చేస్తామని తెలిపారు. రైతు రిజిస్ట్రీ 100 శాతం పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. అనంతరం జిల్లా అధికారులతో మాట్లాడుతూ జనగణన కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించేందుకు జిల్లాలో తగిన ఏర్పాట్లు చేయవలసిందిగా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు స్వయంగా ఆన్‌లైన్ నమోదు (సెల్ఫ్ ఎన్యూమరేషన్) చేసుకునే అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం మే 11 నుండి జూన్ 9 వరకు ఎన్యూమరేటర్లు ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహించబడనున్నందున అవసరమైన సాంకేతిక సదుపాయాలు కల్పించి, ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాల్సిందిగా అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈఓ నాగలక్ష్మి, సిపిఓ సంజీవరావు, గృహ నిర్మాణ శాఖ పిడి రవీంద్రనాథ్, తదితర అధికారులు పాల్గొన్నారు.

# సంక్షేమ వారం కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

● **జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**






**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు నిర్వహించనున్న 7 రోజుల సంక్షేమ వారాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్ పి.శ్రీజ, సంక్షేమ శాఖల మరియు సంబంధిత శాఖల అధికారులతో సంక్షేమ వారం నిర్వహణపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 99 రోజుల ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, మైనారిటీ గురుకుల విద్యాలయాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని తెలిపారు.విద్యార్థుల అభివృద్ధి కోసం క్విజ్, విద్యా విశ్లేషణ, చిత్రలేఖనం, పెయింటింగ్ పోటీలు నిర్వహించాలని సూచించారు. అలాగే వసతి గృహాలలో అవసరమైన మరమ్మతు పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశాలు నిర్వహించి వసతులు, విద్యా ప్రమాణాలపై చర్చించాలని తెలిపారు. విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు, వేసవి శిబిరాలు, బడి బాట కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.ఖమ్మం జిల్లాలోని 181 సంక్షేమ హాస్టళ్లలో ఈ కార్యక్రమాన్ని సమగ్రంగా అమలు చేయాలని, ప్రతి హాస్టల్‌కు ప్రత్యేక అధికారులను నియమించిన నేపథ్యంలో వారు రోజువారీగా కార్యక్రమాలలో పాల్గొని పర్యవేక్షణ చేయాలని సంబందిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం జిల్లాలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రస్తుతం 82 శాతం పూర్తయ్యిందని, రాష్ట్రంలో రెండవ స్థానంలో కొనసాగుతున్నామని, జూన్ 2వ తేదీలోగా 100 శాతం నమోదు పూర్తిచేయాలని వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.సంక్షేమ వారం కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ శ్రీరాం, సంక్షేమశాఖ అధికారులు విజేత, జ్యోతి, నవీన్ బాబు, విజయలక్ష్మి, హౌసింగ్ శాఖ అధికారి శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఈర్య తండా అంగన్‌వాడీలో ఘనంగా పోషణ్ పఖ్వాడా







**చెన్నారావుపేట ఏప్రిల్ 18:**మండల పరిధిలోని ఈర్య తండా అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం పోషణ్ పఖ్వాడా కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్ మేడి సరోజన ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఐసీడీఎస్ సూపర్ వైజర్ కె.రాధ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సూపర్ వైజర్ రాధ మాట్లాడుతూ.. గర్భిణీలు, బాలింతలు మరియు చిన్నారులు పోషకాహార లోపానికి గురికాకుండా ఉండాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్థానికంగా లభించే కూరగాయలు, ఆకుకూరలు, పప్పు దినుసులు, పాలు, గుడ్లు మరియు మిలెట్స్ చిరుధాన్యాలు తప్పనిసరిగా ఆహారంలో భాగం చేసుకోవాలని సూచించారు. వీటి వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తి పెరిగి, వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటారని ఆమె వివరించారు.అనంతరం అంగన్‌వాడీ టీచర్ సరోజన మాట్లాడుతూ.. ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందజేస్తున్న పోషకాహార పదార్థాలను వృథా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు ఎత్తు, బరువు కొలతలు తీశారు. అలాగే వివిధ రకాల పోషక పదార్థాలతో కూడిన ప్రదర్శనను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం,ఆశా కార్యకర్తలు, గర్భిణీలు, బాలింతలు చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# 111 జీవోలో అక్రమ వెంచర్లు




- కనకమామిడిలోసర్వేనెంబర్ 104, నజీబ్ నగర్ 73,74
- విలేకరులకు నోటీసులు చూపించను
- ఎవ్వరికైనా చెప్పుకోండి అంటున్న కనకమామిడి పంచాయతీ కార్యదర్శి దేవేందర్ రెడ్డి
- వెంచర్ నిర్వాహకులకు సహకరిస్తున్న పంచాయతీ సెక్రటరీ అంటూ గ్రామంలో ఆరోపణలు







**మొయినాబాద్ //చేవెళ్ల కాంసెన్సీ రంగారెడ్డి డిస్ట్రిక్ట్ ఇంచార్జ్**

111GO లో అక్రమ వెంచర్లు, నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం..నిబంధనలకు విరుద్ధంగా చేపడితే నోటీసులు ఇచ్చి సదరు నిర్మాణాలను నేలమట్టం చేస్తాం'..ఇది పంచాయతీ రాజ్ టౌన్‌ప్లానింగ్ అధికారులు చెప్పే మాట..కానీ క్షేత్రస్థాయిలో మాత్రం కాసులకు కక్కుర్తి పడుతూ అక్రమార్కులకు అధికారులు కొమ్ముకాస్తున్నారు. వెంచర్ల నిర్మాణాలకు అధికారులు అడ్డుకట్ట వేయలేకపోతున్నారు. ఫిర్యాదు చేసినా ఒత్తిడి తెచ్చినా కేవలం నోటీసులతో సరిపెడుతున్నారే తప్ప, ఆపై చర్యలకు వెళ్లడం లేదు. ఇదే సమయంలో సదరు షోకాజ్ అందుకున్న నిర్మాణదారుడు డబ్బులిస్తే చాలు కొందరు అధికారులు ఆ నిర్మాణం జోలికి వెళ్లడం లేదనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అదేమని అడిగితే నోటీసులు ఇచ్చాము, తరువాత చర్యలు తీసుకుంటాం అని స్థానిక పంచాయతీ రాజ్ టౌన్ ప్లానింగ్ అధికారులు చెబుతున్నారు.

## అక్రమ నిర్మాణాలు ఇలా..

ఒక నిర్మాణం చేపట్టాలంటే ముందు ఆ స్థలం (నాన్ అగ్రికల్చర్ ల్యాండ్ ) నాలా కన్వెర్షన్ చేయాలి. ఆ తరువాతే వెంచర్ అయినా ప్లాట్ అయినా నిర్మాణం చెయ్యాలి.
కాని ఇక్కడ 111GO గ్రామాలలో పంచాయతీ కార్యాలయానికి కూతవేటు దూరంలో అక్రమ వెంచర్లు వెలుస్తున్నాయి. రంగారెడ్డి జిల్లా 111GO పరిధిలోని మొయినాబాద్ మండలం కనకమామిడి గ్రామ రెవెన్యుపరిధిలో సర్వే నెంబర్ 104, నజీమ్ నగర్ 73,74 లలో 8 ఎకరాల 36 గుంటల భూమిలో 111GO నిబందనలకు పాతరేసి అక్రమ వెంచర్ నిర్మాణం కొనసాగుతుంది. ఫామ్ ల్యాండ్ పేరుతో
రోడ్ల నిర్మాణాలు చేస్తూ పక్కా వెంచర్ నిర్మిస్తున్నారు.
ఈ అంశాన్ని గ్రామపంచాయతీ కార్యదర్శికి, మండల పంచాయతీ అధికారికి పిర్యాదు చేసినప్పటికి అటువైపు కన్నెత్తి చూడని పరిస్థితి నెలకొందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

## కనకమామిడి పరిధిలో అక్రమాలకు సెక్రటరీ అండదండలు

రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండల పరిధిలోని 111 GOలోని కనకమామిడి గ్రామ రెవెన్యూ పరిధిలో గత కొన్ని నెలలుగా అక్రమ వెంచర్ పనులు కొనసాగుతున్నాయి. ఏప్రిల్ 9న అక్రమవెంచర్ కు సంబందించి ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి దేవేందర్ రెడ్డిని వివరణ కోరగా నేను చూస్తానని చెప్పారు. 8 రోజులైన ఇప్పటికి ఎటువంటి చర్యలు తీసుకోలేదు. కనీసం నోటీసులు ఇవ్వలేదు. గ్రామపరిధిలో వెలుస్తున్న అక్రమ వెంచర్స్, నిర్మాణాలకు సెక్రటరీ పూర్తి సహకారం ఉందని స్థానికంగా వినిపిస్తున్న ప్రధాన ఆరోపణ. జిల్లా ఉన్నతాధికారులు ఇలాంటి అక్రమ వెంచర్లు, నిర్మాణాలపై దృష్టిపెట్టాలని స్థానికులు ప్రజలు కోరుతున్నారు.

ఆదివారం, ఏప్రిల్ 19, 2026
ప్రజావాణి తెలుగు డైలీ



# 'హాయ్ నాన్న' దర్శకుడితో విజయ్ దేవరకొండ కొత్త సినిమా..

## గ్లోబల్ టీమ్‌తో భారీ యాక్షన్ అడ్వెంచర్!

విజయ్ దేవరకొండ తన అభిమానులకు అదిరిపోయే అప్‌డేట్ ఇచ్చారు. తన తర్వాతి సినిమాను అధికారికంగా ప్రకటించారు. యువ దర్శకుడు శౌర్యువ్ దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కనుంది. ఈ విషయాన్ని విజయ్ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా వెల్లడిస్తూ, ఓ ఆసక్తికరమైన పోస్టర్‌ను కూడా పంచుకున్నారు. ప్రపంచస్థాయి సాంకేతిక నిపుణులతో ఈ ప్రాజెక్ట్ రూపుదిద్దుకోనుండటంతో సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి.




ఈ సందర్భంగా విజయ్ దేవరకొండ తన పోస్టులో... "నా తర్వాతి చిత్రం చఎణ×ూప్త్రశీబతీఎబజ. ఈ భయపెట్టే సినిమాను రూపొందించే ధైర్యమైన బాధ్యతను తీసుకున్న బృందాన్ని పరిచయం చేస్తున్నాను. శౌర్యువ్ అద్భుతమైన ఆలోచనలకు, హృదయానికి తగ్గట్టుగా ఈ గ్లోబల్ టీమ్‌తో పనిచేస్తుండటం చాలా సంతోషంగా ఉంది. గర్జించండి మిత్రులారా. నా సర్వస్వాన్ని దీనికి ధారపోస్తాను" అంటూ అభిమానుల్లో ఉత్సాహం నింపారు. ఆయన పంచుకున్న పోస్టర్‌లో, నాలుగు కుక్కలను తీసుకుని నడుస్తుండగా, ఆయన వెనుక సాంకేతిక బృందం ఆయుధాలు పట్టుకుని కనిపించడం ఆసక్తి రేపుతోంది. ఈ చిత్రానికి ప్రపంచస్థాయి సాంకేతిక బృందం పనిచేస్తుండటం విశేషం. ప్రపంచంలోని అత్యుత్తమ సినిమాటోగ్రాఫర్లలో ఒకరైన అలెజాండ్రో మార్టినెజ్ కెమెరామెన్‌గా వ్యవహరించనున్నారు. మలయాళంలో 'హృదయం' చిత్రంతో సంచలనాలు సృష్టించిన హేషమ్ అబ్దుల్ వాహబ్ సంగీతం అందిస్తున్నారు. ఇక 'గాడ్స్ ఆఫ్ ఈజిప్ట్', 'బ్యాట్మన్ ఫరెవర్' వంటి హాలీవుడ్ చిత్రాలకు పనిచేసిన ప్రముఖ విజువల్ ఎఫెక్ట్స్ డైరెక్టర్ ఎరిక్ దర్ట్ వీఎఫ్‌ఎక్స్ బాధ్యతలు చూసుకోనున్నారు. ప్రవీణ్ ఆంటోనీ ఎడిటర్‌గా, సురేష్ సెల్వరాజన్ ప్రొడక్షన్ డిజైనర్‌గా పనిచేయనున్నారు. వైరా ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై ఈ చిత్రాన్ని నిర్మించనుంది. "ఈ కోపమంతా ఒకప్పుడు ప్రేమే" అనే ట్యాగ్‌లైన్ సినిమా కథపై క్యూరియాసిటీని పెంచుతోంది. ఇదిలా ఉంటే... విజయ్ దేవరకొండ పోస్టుపై నటి మృణాల్ ఠాకూర్ "లెట్స్ గో" అని కామెంట్ చేశారు. దీంతో ఈ సినిమాలో హీరోయిన్‌గా ఆమెనే నటిస్తున్నారా? అనే ఊహాగానాలు మొదలయ్యాయి. మొత్తం మీద ఈ అనౌన్స్‌మెంట్ సినిమాపై అంచనాలను తారాస్థాయికి చేర్చింది.

# 'మైసా' కోసం రష్మిక కఠోర శ్రమ..

## బ్యాంకాక్‌లో స్పెషల్ ట్రైనింగ్!

స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న తన రాబోయే యాక్షన్ థ్రిల్లర్ 'మైసా' కోసం తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఈ సినిమాలోని పాత్ర కోసం ఆమె థాయ్‌లాండ్‌లోని బ్యాంకాక్‌లో ప్రత్యేకంగా స్టంట్స్, మార్షల్ ఆర్ట్స్‌లో కఠోర శిక్షణ తీసుకుంటున్నారని చిత్ర యూనిట్ వర్గాలు వెల్లడించాయి. రోజుకు దాదాపు 8 గంటల పాటు అంతర్జాతీయ నిపుణుల పర్యవేక్షణలో ఈ ట్రైనింగ్ కొనసాగుతోంది. రవీంద్ర పుల్ల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో రష్మిక ఒక గిరిజన గోండు యువతి పాత్రలో కనిపించనున్నారు. శారీరకంగా దృఢంగా ఉండటంతో పాటు, భావోద్వేగాలను కూడా పండించాల్సిన పాత్ర ఇది. కథ విని ఎంతగానో ప్రభావితమైన రష్మిక, ఈ పాత్రకు పూర్తి న్యాయం చేసేందుకు శారీరకంగా, మానసికంగా సిద్ధమవుతున్నారు. ఇటీవల దర్శకుడు రవీంద్ర.. రష్మిక శిక్షణ ఫోటోలను పంచుకుంటూ, ఆమె పాత్రను "గాయాలతో రాసిన యుద్ధంలో ఒక ఆయుధం" అని అభివర్ణించారు. త్వరలోనే కేరళలో 16 రోజుల పాటు కీలకమైన యాక్షన్ షెడ్యూల్ ప్రారంభం కానుంది. ఈ షెడ్యూల్ కోసమే రష్మిక బ్యాంకాక్‌లో ప్రత్యేక శిక్షణ పొందుతున్నారు. హ్యాండ్-టు-హ్యాండ్ ఫైట్స్, అధునాతన స్టంట్ టెక్నిక్స్ వంటివి నేర్చుకుంటున్నారు. అంతర్జాతీయ యాక్షన్ డైరెక్టర్ ఆండీ లాంగ్ ఈ చిత్రానికి స్టంట్స్ పర్యవేక్షిస్తున్నారు. రష్మికతో పాటు ఈశ్వరీ రావు, గురు సోమసుందరం, రావు రమేష్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. శ్రేయాస్ పి కృష్ణ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, జేక్స్ బిజోయ్ సంగీతం సమకూరుస్తున్నారు. ఈ సినిమా భారతీయ సినిమాలో మహిళా ప్రధాన యాక్షన్ చిత్రాలకు కొత్త బెంచ్‌మార్క్ సెట్ చేస్తుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది.



# మే విరామంలో వారణాసి!

సూపర్ స్టార్ మహేష్ కథానాయకుడిగా రాజమౌళి దర్శకత్వంలో ప్రతిష్టాత్మకంగా -వారణాసి- చిత్రం తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. షూటింగ్ మొదలైన నాటి నుంచి రాజమౌళి అండ్ కో నిర్విరామంగా పని చేస్తోంది. మధ్యలో చిన్న చిన్న విరామాలు తప్ప చిత్రీకరణకు లాంగ్ బ్రేక్ ఇంతవరకూ ఇవ్వలేదు. ప్రస్తుతం హైదరాబాద్ లో ఓ భారీ సెట్ లో ఓ పాట చిత్రీకరిస్తున్నారు. ఈ పాట కోసం నిర్మాతలు భారీగా ఖర్చు చేసి సెట్‌ను నిర్మించినట్లు తెలుస్తోంది. రాజమౌళి మార్క్ గ్రాండియర్ సాంగ్‌లో కనిపిస్తుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది. ఈ ప్రత్యేక గీతానికి ప్రముఖ కొరియోగ్రాఫర్స్ బాస్కో-మార్టిన్ నేతృత్వం వహిస్తున్నారు సౌత్ సినిమాల్లో తనదైన శైలిలో స్టెప్పులు సమకూర్చే బాస్కో ఈ పాటను ఎంతో వినూత్నంగా డిజైన్ చేస్తున్నట్లు సమాచారం. నటీనటుల ఎనర్జీ - బాస్కో కొరియోగ్రఫీ పాటను సినిమాకే హైలైట్‌గా మారుస్తుందని టాక్. హైదరాబాద్ షెడ్యూల్ ముగిసిన తర్వాత చిత్ర బృందం మే నెలలో షూటింగ్‌కు లాంగ్ బ్రేక్ ఇవ్వాలని నిర్ణయిం చుకుందని తెలిసింది. ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటం సహా సాంకేతిక నిపుణులకు కొంత విశ్రాంతి అవస రమని భావించిన జక్కన్న సమ్మర్ బ్రేక్ తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఈ విరామ సమయంలో రాజమౌళి తదుపరి షెడ్యూల్ ప్లానింగ్ , గ్రాఫిక్స్ పనులపై దృష్టి సారించే అవకాశం ఉంది. మే విరామం తర్వాత తిరిగి తదుపరి షెడ్యూల్ జూన్‌లో ప్రారంభం కానుంది. జూన్ నుండి చిత్ర యూనిట్ మళ్ళీ పూర్తి స్థాయిలో షూటింగ్‌లో నిమగ్నం అవుతుంది. అప్పటికి వాతావరణం కూడా అనుకూలంగా ఉంటుంది ఇకాబట్టి కీలకమైన అవుట్‌డోర్ సీన్లను చిత్రీకరించేందుకు దర్శకుడు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఈ లాంగ్ షెడ్యూల్‌తో సినిమాలోని ప్రధాన భాగాన్ని పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలు స్తోంది. పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణం కూడా తగ్గు ముఖం పట్టడంతో? విదేశాల్లో షూట్ చేయాల్సిన సన్నివేశాలకు సంబంధించి కూడా రాజమౌళి అండ్ కో నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంటుంది. సినిమాలో విదేశీ షెడ్యూల్స్ అత్యంత కీలకమైనవి. నెలల తరబడి షూట్ చేయాల్సిన సన్నివేశాలు కాబట్టి ప్లానింగ్ కూడా అంతే పక్కాగా ఉండాలి. అమెరికా-ఇజ్రాయెల్-ఇరాన్ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ప్రణాళిక సిద్ధం చేయాలి. దీనికి సంబంధించి బ్యాకెండ్ లో మరో టీమ్ పని చేస్తుంది. భారీ బడ్జెట్ - భారీ తారాగణంతో రూపొందుతున్న చిత్రంపై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. రాజమౌళి గత చిత్రాల మాదిరిగానే -వారణాసి- కూడా ఇండియన్ సినిమా బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులను సృష్టించడం ఖాయమని ట్రేడ్ విశ్లేషకులు భావిస్తున్నారు.



# భాగ్యశ్రీ బోర్సే..

## యూత్ పడి చస్తున్నారంటే!



గ్లామర్ ప్రపంచంలో కేవలం అందం మాత్రమే ఉంటే సరిపోదు.. ఆ అందానికి అభినయం తోడైనప్పుడే అసలైన గుర్తింపు లభిస్తుంది. ఈ సూత్రాన్ని అక్షరాలా నిజం చేస్తోంది యువ నటి భాగ్యశ్రీ బోర్సే. చారెడేసి కళ్లతో మంత్రముగ్ధులను చేసే చూపులతో మాయ చేయగల ప్రతిభ ఈ యువనటి సొంతం. కృత్రిమమైన హంగుల కంటే, క్యూట్‌గా, నేచురల్‌గా కనిపించే భాగ్యం శైలికి తెలుగు యువత ఫిదా అవుతోంది. అందుకే ప్రస్తుతం సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా ఈ భామ పేరే వినిపిస్తూ విపరీతమైన క్రేజ్‌ను సొంతం చేసుకుంటోంది. మాస్ డైరెక్టర్ హరీష్ శంకర్ రూపొందించిన-మిస్టర్ బచ్చన్- వంటి భారీ చిత్రంతో టాలీవుడ్‌లోకి అడుగుపెట్టిన భాగ్యశ్రీ తన మొదటి ప్రయత్నంలోనే అందరి దృష్టిని ఆకర్షించింది. ఆ తర్వాత ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని సరసన నటించి తన అద్భుత నటనతో అలరించింది. ఆ సమయంలోనే వీరిద్దరి కెమిస్ట్రీ చూసి రామ్ సైతం ఈ బ్యూటీకి పడిపోయాడనే ప్రచారం జరుగుతోంది. వృత్తిపరంగా ఇద్దరూ తమ తమ దారుల్లో దూసుకుపోతున్నారు. వరుస అవకాశాలతో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఇండస్ట్రీలో ఏర్పరచుకుంటోంది. భాగ్యశ్రీ సోషల్ మీడియా ఫాలోయింగ్ చూస్తుంటే తన రేంజ్ ఏంటో అర్థమవుతుంది. ఈ బ్యూటీ షేర్ చేసే ప్రతి పోస్ట్ నిమిషాల వ్యవధిలోనే వేల సంఖ్యలో లైకులు, కామెంట్లతో వైరల్ అవుతోంది. కేవలం ఫోటోలు మాత్రమే కాకుండా, తన డ్రెస్సింగ్ సెన్స్, మేకప్ శైలి కూడా నెటిజన్లను విశేషంగా ఆకట్టుకుంటోంది. అతిగా కాకుండా చాలా నేచురల్‌గా ఉంటూనే ఎంతో ఆకర్షణీయంగా కనిపించే తీరు నేటి తరం హీరోయిన్లలో ఒక సోషల్ మీడియా క్వీన్ గా నిలబెట్టింది.

ప్రస్తుతం ఈ భామ అక్కినేని అఖిల్ సరసన నటిస్తున్న -లెనిన్- చిత్రంపై భారీ అంచనాలు ఉన్నాయి. తాజాగా ఈ సినిమా నుండి విడుదలైన సింగిల్ సాంగ్‌లో భాగ్యశ్రీ తన అందచందాలతో అభిమానుల మతులు చెడగొడుతోంది. అందానికి మించి తన అద్భుతమైన ఆహార్యం, డ్యాన్సులతో హృదయాలను గిల్లుతోంది. అఖిల్ - భాగ్యశ్రీల జోడీ తెరపై ఎంతో ఫ్రెష్‌గా ఉండటంతో ఈ సినిమా తన కెరీర్‌ను మరో స్థాయికి తీసుకెళ్తుందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ చిత్రంలోని భాగ్యశ్రీ లుక్ చూసి టాలీవుడ్ మేకర్స్ మరోసారి అవకాశాలివ్వడం ఖాయమనే చర్చ సాగుతోంది.

భాగ్యశ్రీ గ్లామర్- టాలెంట్ చూస్తుంటే భవిష్యత్తులో టాలీవుడ్‌లో మరిన్ని భారీ ప్రాజెక్టులలో కనిపించడం ఖాయంగా కనిపిస్తోంది. ప్రభాస్, అల్లు అర్జున్, మహేష్, చరణ్ లాంటి పాన్ ఇండియా స్టార్ల సరసన మునుముందు నటించేందుకు ఆస్కారం ఉంది. కేవలం ఒక గ్లామర్ డాల్‌గా మాత్రమే కాకుండా.. వైవిధ్యమైన పాత్రలతో తన నటనను నిరూపించుకోవడానికి సిద్ధమవుతున్న ఈ నేచురల్ బ్యూటీ అగ్ర నటీమణుల జాబితాలో చేరుతుందనే ఫ్యాన్స్ ఊహిస్తున్నారు.

# సీఎం చంద్రబాబుకు పెళ్లి పత్రిక అందించిన బెల్లంకొండ శ్రీనివాస్

టాలీవుడ్ యాక్షన్ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ త్వరలో ఓ ఇంటివాడు కాబోతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తన వివాహానికి హాజరు కావాలని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడును కుటుంబ సమేతంగా కలిసి ఆహ్వానించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి.

కావ్యారెడ్డితో సాయి శ్రీనివాస్ వివాహం జరగనుంది. ఈనెల 29న తిరుమల పుణ్యక్షేత్రంలో కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల మధ్య వీరి పెళ్లి వేడుక జరగనుంది. అనంతరం మే 1వ తేదీన హైదరాబాద్‌లో సినీ, రాజకీయ ప్రముఖుల కోసం ఘనంగా వెడ్డింగ్ రిసెప్షన్ ఏర్పాటు చేయనున్నారు. ఈ నేపథ్యంలోనే శ్రీనివాస్ తన తండ్రి, ప్రముఖ నిర్మాత బెల్లంకొండ సురేశ్, తల్లి, సోదరుడు గణేశ్‌తో కలిసి సీఎం చంద్రబాబును, మంత్రి నారా లోకేశ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు.. బెల్లంకొండ శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

'అల్లుడు శీను' చిత్రంతో హీరోగా అరంగేట్రం చేసిన సాయి శ్రీనివాస్, మాస్ యాక్షన్ చిత్రాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రస్తుతం ఆయన 'హైందవ', 'టైసన్ నాయుడు' వంటి సినిమాలతో బిజీగా ఉన్నారు.



Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com